నేటినేటి మేటి
సినీ వీక్షకులకు
నవచలనచిత్రవారపత్రిక
సినిమా రంజని

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

# ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ శనివారం 30-5-87 సంపుటం : 74 సంచిక : 59 పుటలు : 8 వెల : 90 పైసలు

# పూర్వప్రధాని చరణ్‌సింగ్ కన్నుమూత



న్యూఢిల్లీ, మే 29:

భారత మాజీ ప్రధాని, లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీచరణ్‌సింగ్ శుక్రవారం ఉదయం 2.25 గంటలకు మరణించారు.

ఆయన 1985 నవంబరు 29 నుంది అస్వస్థులుగానే వున్నారు. రాత్రి 1.15 గంటల నుంది ఆయన పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆయన అల్లుడు డాక్టర్ జె.పి.సింగ్‌తో సహా రామమనోహర్ లోహియా అనుపత్రి సీనియర్ రాష్ట్రస్థాయి అయన యింటికి హుటాహుటిన వెళ్ళినా ఫలితం లేకపోయింది.

శ్రీ చరణ్‌సింగ్ వయస్సు 85 సంవత్సరాలు. ఆయనకు భార్య, కుమారుడు, అయిదుగురు కుమార్తెలు వున్నారు. ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం యింటివద్దనే రెండురోజుల పాటు వుంచుతారు.

భారతదేశ రాజకీయాలలో 50ఏళ్లకు పైగా ప్రముఖపాత్ర వహించిన శ్రీ చరణ్‌సింగ్ ఉత్తరప్రదేశ్ మీరట్ జిల్లాలోని నూర్‌పూర్ గ్రామంలో 1902 డిసెంబర్‌లో జన్మించారు. రైతునాయకుడుగా, "చౌదరిసాహెబ్"గా ప్రాచుర్యం పొందిన శ్రీ సింగ్ దృఢసంకల్పానికి, క్లిష్ట రాజకీయ వ్యూహాలకు పేరు పొందారు.

1923లో న్యాయశాస్త్రంలో ఆయన పట్టభద్రుడై 1925లో ఆగ్రా విశ్వవిద్యాలయంనుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. న్యాయశాస్త్రంలోకూడా శిక్షణ పొందిన శ్రీ సింగ్ 1929లో మీరట్‌కు వచ్చేవరకూ ఘజియాబాద్‌లో ప్రాక్టీస్ చేశారు. తరువాత స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొని అనేకసార్లు జైలుశిక్ష అనుభవించారు.

ఆయన 1937లో తొలిసారిగా యుక్తప్రాంతనుండి ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికైనారు. తరువాత వరుసగా 1946, 1952, 1962, 1967 ఎన్నికలలో అదే నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. 1946లో శ్రీ గోవిందవల్లభపంత్ మంత్రివర్గంలో పార్లమెంటరీ కార్యదర్శిగా ప్రవేశించారు. అయిదేళ్ల తరువాత న్యాయ, సమాచారశాఖలకు మంత్రి అయ్యారు. అలాగే రెవెన్యూ, వైద్య, ఆరోగ్య మంత్రిత్వశాఖలను నిర్వహించారు.

1952లో శ్రీ సంపూర్ణానంద్ మంత్రివర్గంలో రెవెన్యూ, వ్యవసాయ మంత్రి అయ్యారు. 1959 ఏప్రిల్‌లో రాజీనామా చేశారు. 1960లో శ్రీ సి. బి. గుప్తామంత్రివర్గంలో హోం, వ్యవసాయ శాఖలు నిర్వహించారు. శ్రీమతి సుచేతా కృపలాని హయాంలో 1962-63లో వ్యవసాయ, అటవీశాఖలు నిర్వహించారు. 1965లో వ్యవసాయశాఖ వదలి, 1966లో స్థానిక పాలనాశాఖ స్వీకరించారు.

1967లో శ్రీ సి. బి. గుప్తామంత్రివర్గాన్ని, సక్రమైన నేతృత్వం వహించారు. 1968లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎస్. పి. డి. మంత్రివర్గాన్ని నెలకార్చి, తరువాత అసెంబ్లీని రద్దుచేసి కొత్త ఎన్నికలు జరుపమని గవర్నర్‌కు సలహాయిచ్చారు. 1969లో భారతీయ క్రాంతిదళ్‌ను స్థాపించి అసెంబ్లీ మధ్యంతర ఎన్నికలలో 98సీట్లు గెలిచారు. కాంగ్రెసు పరిక తరువాత 1970 ఫిబ్రవరిలోకాంగ్రెస్ కాంగ్రెస్‌ను వదలి ప్రతిపక్ష సంయుక్త విధాయక దళానికి నాయకత్వం వహించారు. 1968లో రాష్ట్రపతి పాలన విధించారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన భూసంస్కరణలకు చొరవ తీసికొన్నారు. 1939లో ఋణవిమోచన చట్టం, 1960లో లాండ్‌హోల్డింగ్స్ చట్టం ప్రవేశపెట్టారు. సమర్థుడైన పాలకునిగా ఆయనకు స్వతంత్రభారతంలో ఎంతో ప్రాముఖ్యం వున్నా ఆయన ఆర్థిక భావనలు, రాజకీయవైఖరి కేంద్ర నాయకులకు ఉక్కిరిబిక్కిరిగా వుండేవి.

తర్వాత ఆయన భారతీయ లోక్‌దళ్‌లో బి. కె. డి., సంయుక్త సోషలిస్టు పార్టీ, స్వతంత్ర పార్టీ కలిశాయి. ఈ పార్టీ 1974 అసెంబ్లీ ఎన్నికలలో 106 సీట్లు గెలిచింది.

1977 లోక్‌సభ ఎన్నికల వరకూ శ్రీ చరణ్‌సింగ్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకునిగా వున్నారు. ఆ లోక్‌సభ ఎన్నికలలో పార్లమెంటుకు ఎన్నికై శ్రీ మురార్జీ నేతృత్వంలోని జనతా ప్రభుత్వంలో హోంమంత్రి అయ్యారు. శ్రీ మురార్జీతో అభిప్రాయ భేదాలవల్ల 1978 జూన్30న తన పదవికు రాజీనామా చేశారు. కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజ్ నారాయణ్‌తో సహా రాజీనామా చేశారు. శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌తో సహా పార్టీ త్రయోవింశతి భక్తి విరతంగా 1979 జనవరి 24న ఉపప్రధానిగా, ఆర్థికశాఖ మంత్రిత్వాన్ని కూడా స్వీకరించారు.

శ్రీ మురార్జీ దేశాయ్‌తో అయనకు

(మిగతా 8 వ పేజీలో)

## కేంద్ర మంత్రివర్గం జోహార్లు

న్యూఢిల్లీ, మే 29 :

కేంద్ర మంత్రివర్గ ప్రత్యేక సమావేశం శ్రీ చరణ్‌సింగ్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. స్వతంత్రభారత దేశం పురోభివృద్ధిలో ఆయన గణనీయమైన పాత్ర నిర్వహించారని తీర్మానంలో పేర్కొన్నారు. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అధ్యక్షత వహించిన ఆ సమావేశంలో శ్రీ చరణ్‌సింగ్ స్మృత్యర్థం రెండు నిముషాల పాటు మౌనం పాటించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీచరణ్ సింగ్ యింటికి వెళ్ళి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. దహన సంస్కారాలు ఏర్పాట్లను పర్యవేక్షించే బాధ్యతను ప్రధాని యిద్దరు క్యాబినెట్ మంత్రులు శ్రీ బూటా సింగ్, శ్రీమతి మోహసీనా కిద్వాయ్‌లకు అప్పగించారు. ఆదివారం అంత్యక్రియలు జరుగుతాయి.

శ్రీ రాజీవ్‌గాంధీ చరణ్‌సింగ్ యింటికి కారులో వెళుతుండగా యింటి ఆవరణలో గుమిగూడిన ప్రజలు రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన దహన సంస్కారాలు నిర్వహించాలంటూ నినాదాలు చేశారు.

సర్గీయ చరణ్‌సింగ్ గౌరవార్థం కేంద్రప్రభుత్వం నాలుగు రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. ప్రభుత్వ భవనాలలో అధికారికంగా అంత్యక్రియలు నిర్వహిస్తారు.

శ్రీ చరణ్‌సింగ్ అంత్యక్రియలు అదివారం సాయంత్రం ఐదు గంటలకు యమునా నదీ తీరంలో జరుగుతాయని లోక్‌దళ్ (బి) ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రమణ్యస్వామి యిక్కడ చెప్పారు. దహన సంస్కారాల ప్రదేశం గురించి ఢిల్లీ పాలక వర్గంతో యింకా చర్చలు జరుగుతున్నాయన్నారు. విజయఘాట్, శాంతివనం భూమి స్థలం ఎంపిక చేయాలని పార్టీ సూచించింది.

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ శ్రీ చరణ్‌సింగ్ యింటికివెళ్ళి, ఆయన భౌతిక కాయంమీద పుష్పగుచ్ఛం వుంచారు.

కిసాన్‌నేత శ్రీ చరణ్‌సింగ్ సామాన్యుడిలా సాదాసీధా జీవితం గడిపే వారని, అడంబరాలు ఆయనకు గిట్టవని ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ డా॥బెజవాడ గోపాలరెడ్డి అన్నారు. శ్రీ సింగ్ మరణం దేశభవిష్యత్తు అయోమయంలో పడేసిందని లోక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న అన్నారు.

### సంతాప సభ

హైదరాబాద్, మే 29 :

మాజీప్రధాని, లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ మృతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ఈనెల 30న సంతాపసభ ఏర్పాటు చేశారు. ఈ సభాచేతానికి శ్రీ రామారావు వివిధ పార్టీల నాయకులను ఆహ్వానించారు.

సంపాదకీయం :

## కీ. శే. చరణ్ సింగ్

వృద్ధ జాతీయ నాయకుడు చౌదరి చరణ్‌సింగ్ శుక్రవారం తెల్లవారు జామున కాలధర్మం చెందారు. ఆయన వయసు 82. ఇటీవలి కాలంలో బాబూ జగ్‌జీవన్‌రాం, జయప్రకాశ్‌నారాయణ్ వంటివారి నిష్క్రమణతో పాతకాలపు స్వాతంత్ర్యసమరయోధుల సంఖ్య బాగా తగ్గిపోయింది. వారిలో శ్రీ మురార్జీదేశాయ్ ఒక్కరే జీవించి ఉన్నారు. కాని ఆయన ప్రస్తుతం రాజకీయాలకు మొత్తంమీద దూరంగానే ఉన్నారు. కీ.శే. చరణ్‌సింగ్ కొంతకాలంగా బాగా జబ్బుగా ఉన్నారు కాని ఆయన చివరి దాకా ఒక రాజకీయ శక్తిగానే గుర్తించబడుతూ వచ్చారు.

భారతదేశంయొక్క జాతీయోద్యమానికి నేడు హిందీ ప్రాంతంగా వర్ణించబడుతున్నది కేంద్రంగా ఉంటూవచ్చిందంటే అతిశయోక్తికాదు. పండిత జవహర్‌లాల్ నెహ్రూ కుటుంబం ఈ ప్రాంతానికి చెందినదే. అనేక కారణాలవల్ల ఈ కుటుంబానికి చెందినవారు కొన్ని దశాబ్దాలుగా భారత రాజకీయ రంగంమీద ప్రధానపాత్ర నిర్వహిస్తూ వచ్చారు. అందుచేత చౌదరి చరణ్‌సింగ్ మొదలయిన రాజకీయనాయకుల కృషికి తగినంత గుర్తింపు లభించలేదు. ఆయన పార్టీ మార్పిడిరాజకీయాలుకూడా కీ.శే. చరణ్‌సింగ్‌కు కొంత అపకీర్తి తెచ్చినమాట నిజమే. అంతేకాకుండా ఆయన కులాభిమానాలమీద అధికంగా ఆధారపడే రాజకీయ నాయకుడుగా వర్ణింపబడ్డారు.

ఈ చివరి ఆరోపణలో నిజంలేదని నమ్మదగిన వ్యాఖ్యాతలు ఎందరో సహేతుకంగా వాదించకపోలేదు. జాతీయోద్యమంలో ప్రధానంగా బయటపడిన భావాలు గతం మీద, గౌరవంమీద, ఆధారపడి ఉండవచ్చు కాని అవి భవిష్యత్తును నిర్మించుకోడానికి ఆధారాలు కాగలవన్న విశ్వాసం కలవారే అధికంగా అందులో పాలుగొన్నారన వచ్చు. భారతదేశం భావాలతోసహా అన్నిటికి దిగుమతుల మీద ఆధారపడనక్కరలేదని ఇక్కడ సామాన్య ప్రజలకి దగ్గరగా ఉండే కొన్ని మంచి సంప్రదాయాలు వాటి సహితం అభివృద్ధి సాధించవచ్చునని నమ్మిన వారిలో కీ. శే. చరణ్‌సింగ్ ఒకరు. ఆచరణలో కొన్ని పొరపాట్లు జరిగి ఉండవచ్చు కాని అయన విధానాలు సామాన్య భారతీయుల అవగాహనలకి దూరంగా ఉండేవని ఎవరూ అనలేదు.

నేలవిడిచి సాముచేయడం అయనకు గిట్టదని ఎవరయినాఅంటే అది అతిశయోక్తి కానేరదు. ఇంతకల్లోలంగా ఉన్నప్పటికీ దేశంలోని రాష్ట్రాలలో కల్లా పంజాబుదే తలసరి ఆదాయంలో ప్రథమస్థానం వ్యవసాయం యొక్క ప్రాముఖ్యాన్ని అర్థంచేసుకొన్న భారతీయ రాజకీయనాయకులలో చౌదరి చరణ్‌సింగ్ ముఖ్యమైనవారు. ఈ దేశంలో అత్యధిక సంఖ్యాకులు వ్యవసాయం చేసి జీవిస్తున్నారు. వారి అభివృద్ధికన్నా వాంఛనీయమైనది ఉండబోదు. ఏ విధంగా చూసినా చౌదరి చరణ్‌సింగ్ అస్తమయం భారత దేశంలో తీరని లోటును సృష్టిస్తుంది.

## జాఫ్నా దాడుల్లో వెయ్యి మంది తమిళుల మృతి

కొంబో, మే 29 :

జాఫ్నాలో సాయుధదళాల దాడులలో పౌరులు మరణించినట్లు మొట్టమొదటి సారిగా శ్రీలంక శుక్రవారం నాడు అంగీకరించింది. గత నాలుగు రోజుల పోరాటంలో కనీసం 400 మంది సైనికులు, పౌరులు, తీవ్రవాదులు మరణించినట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

గురువారం వరకు జాఫ్నాలో 173 మంది మరణించినట్లు అధికార వివరాలు చెప్తున్నాయి, జాఫ్నాలో తమిళ తీవ్రవాదులను మట్టుపెట్టడానికి తీసుకున్న సైనిక చర్యలో పౌరులు మరణించినట్లు అంగీకరిస్తూ అధికార ప్రకటన వెలువడింది. 20 మంది పౌరులు మరణించినట్లు ఇప్పుడు తెలియవచ్చిందని ప్రకటన తెల్పింది.

అయితే పౌరులు 200 మందిదాకా మరణించినట్లు ఇతరులు మట్లాడుతున్నారిలో ఎక్కువమంది మొదటి రోజునే మరణించినట్లు వీరు చెబుతున్నారు. అయితే ఈ ఆరోపణ నిరాధారమైనదని అధికారవర్గాలు ఖండించాయి.

వడమరచ్చి ప్రాంతంలో గడచిన వారం మరో 46 మంది తెల్లరిస్టులు మరణించారని, నలుగురు గాయపడ్డారని ఈ ప్రాంతం ఇప్పుడు ఇంచుమించు భద్రతా దళాల అధీనంలో ఉన్నదని అధికార ప్రకటన తెల్పింది. దీనిలో ఈ పోరాటంలో ఇంతవరకు మరణించిన తమిళ తీవ్రవాదుల సంఖ్య 126 గురువారం వరకు 27 మంది సైనికులు మరణించినట్లు అధికారులు తెల్పారు. అయితే వీరి సంఖ్య 115 దాకా ఉంటుందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇన్నిరోజులు పోరాటం జరిగినా ప్రభుత్వం పెద్దగా సాధించిన దేమీ లేదని తెలియవచ్చింది.

మే 26 నుండి జాఫ్నా ద్వీపకల్పంలోని వడమరచ్చి ప్రాంతంలో జరుగుతున్న పోరాటంలో వెయ్యిమందికి పైగా శ్రీలంక తమిళ పౌరులు మరణించారని, వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారని మద్రాసులో తమిళ సహకార కేంద్రం ప్రతినిధులు తెల్పారు.

ఇదిలా ఉండగా శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జె.ఆర్. జయవర్ధనే గురువారం ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీతో టెలిఫోన్‌లో మాట్లాడారని, తాను జాఫ్నాలో తీసుకోవలసిన చర్యలనే తీసుకుంటున్నానని చెప్పినట్టు ఆంగ్ల దినపత్రిక 'సన్' వ్రాసింది.

జాఫ్నాలోని పరిస్థితిని శ్రీ గాంధి అర్థం చేసుకోగలరని, అక్కడ పేర్పాటువాదులైన టెర్రరిస్టులు ప్రభుత్వంపై పోరాటం సాగిస్తున్నారని అయన చెప్పినట్లు కూడ 'సన్' వ్రాసింది.

నిగ్రహం చూపాలని భారత్ ఇచ్చినసలహాపై శ్రీజయవర్ధనే శ్రీగాంధిని అడుక్కు 'ఎల్.టి.టి.ఇ.'కి, 'ఈలోన్'కు చెప్పమనండి. ఆయుధాలు కాపు కోడడానికి టెర్రరిస్టులకు డబ్బు ఇస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌కు కూడా చెప్పమనండి" అని భారత హైకమీషనర్‌తో అన్నట్టు 'సన్' వ్రాసింది.

## "మచ్చలేని వ్యక్తి": లోక్‌దళ్ అధినేతకు జోహార్లు

న్యూఢిల్లి, మే 29 :

మాజీ ప్రధాని, శ్రీ చరణ్‌సింగ్ మృతికి రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ చరణ్ సింగ్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడని అయన స్మరించారు.

మాజీ ప్రధాని, లోక్‌దళ్ నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ మృతిపట్ల ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ చరణ్‌సింగ్ జాతీయోద్యమ వీరునిగా, నిరాడంబరునిగా, ఏకాగ్రలక్ష్యసాధకునిగా ప్రజల హృదయాలలో నిలిచి వుంటారని శ్రీ రాజీవ్ ప్రస్తుతించారు. అయన మృతితో దేశం గౌరవనీయ అంకితభావంకల నాయకుణ్ణి కోల్పోయిందని శ్రీ రాజీవ్ వివరాన్ని వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీనాయకత్వంలో జాతీయ ఉద్యమంలో ప్రవేశించిన శ్రీ సింగ్ గ్రామీణాభ్యుదయాన్ని తన జీవిత లక్ష్యంగా నిలుపుకున్నారని శ్రీ రాజీవ్ నివాళులు అర్పించారు.

శ్రీ సింగ్ కుటుంబానికి అయన తన సంతాపాన్ని తెలిపారు.

మాజీ ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ పేదలకు అణచివేతకు గురైన వారికి గొప్ప స్నేహితుడని పశ్చింతకు గీటురాయి అని మాజీ రాష్ట్రపతి శ్రీ సంజీవ రెడ్డి ప్రస్తుతించారు.

రాజకీయ సంక్షోభ సమయంలో తాను శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రధానిగా నియమించటాన్ని కొందరు విమర్శించారని, అయితే తాను అదని చేసినందుకు నివారించటం లేదని శ్రీ రెడ్డి అన్నారు. "ప్రధాని పదవికి అర్హత వ్యక్తిని నేను ఎంపిక చేశాను అని శ్రీరెడ్డి స్పష్టం చేశారు.

శ్రీ చరణ్‌సింగ్ నివాసం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ప్రజాజీవితంలో అపుగరుగున అవినీతి పేరుకు పోరాడిన సమయంలో శ్రీ చరణ్‌సింగ్ "మచ్చలేని వ్యక్తిత్వంతో జీవించారని" శ్రీసంజీవరెడ్డి నివాళులు అర్పించారు.

### ఎన్‌టి.ఆర్ సంతాపం

మాజీ ప్రధాని, లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ మృతికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, జనతా ప్రభుత్వంలో ఉప ప్రధానిగా తరువాత ప్రధాన మంత్రిగా శ్రీ చరణ్‌సింగ్ తన పాలనా సమర్థ్యాన్ని నిరూపించుకున్నారని శ్రీ ఎన్టీ ఆర్ ప్రస్తుతించారు.

లోక్‌దళ్ స్థాపకునిగా, సామాన్య పౌరుని స్నేహితునిగా, దేశ సౌభాగ్యానికి చెన్నెముకలైన రైతులకు నిజమైన నాయకునిగా శ్రీ చరణ్‌సింగ్ కలకాలం ప్రజలకు గుర్తుంటారని శ్రీ ఎన్టీ ఆర్ నివాళులు అర్పించారు.

(మిగతా 8 వ పేజీలో)

## ప్రముఖ సినీదర్శకుడు పి. పుల్లయ్య కాలధర్మం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 29 :

ప్రఖ్యాత సినీ దర్శకుడు శ్రీ పి. పుల్లయ్య శుక్రవారం ఉదయం మద్రాసులోని ఆయన నివాసంలో కాలధర్మం చెందారు. అయన వయస్సు 77 సంవత్సరాలు.

శ్రీ పుల్లయ్య నిర్మించి దర్శకత్వం వహించిన అనేక చిత్రాలు బహుళ ప్రజాదరణ పొందాయి. ఈయన 1934లో "హరిశ్చంద్ర" చిత్రానికి మొట్టమొదటి సారిగా దర్శకత్వం వహించారు.

దక్షిణభారత చలనచిత్ర రంగంలో ప్రఖ్యాతి పొందిన శ్రీ పుల్లయ్య 50 చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఈయన నిర్మించి ప్రజాదరణ పొందిన అనేక చిత్రాలలో శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం, సిరిసంపదలు చెప్పుకోదగ్గవి.

ప్రముఖ నటీమణి శ్రీమతి శాంతకుమారి శ్రీ పుల్లయ్య సతీమణి.



తెలుగు, తమిళ, హిందీ, భాషలలో 60చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన దర్శకత్వం వహించిన అర్థాంగి చిత్రానికి జాతీయ ఉత్తమ దర్శకత్వ అవార్డు లభించింది.

దక్షిణభారత ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, దక్షిణభారత ఫిలిం ప్రొడ్యూసర్స్ గిల్డ్‌కు శ్రీ పుల్లయ్య అధ్యక్షులుగా ఎనలేని సేవలు చేశారు.

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును పొందిన శ్రీ పుల్లయ్య కొన్ని తమిళ చిత్రాలను గూడా నిర్మించారు.

శ్రీ పుల్లయ్య మరణంతో తెలుగు చలనచిత్ర రంగం ఒక ప్రముఖ దర్శకుణ్ణి కోల్పోయిందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు పేర్కొంటూ అయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ అయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

### ఎన్.టి.ఆర్ సంతాపం

తెలుగు చలనచిత్ర పరిశ్రమ పితామహుడు శ్రీ పి. పుల్లయ్య మరణంపట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఆయన ఎనలేని సేవ చేశారు. తెలుగు చలనచిత్ర చరిత్రలో వ్యక్తిగానికి చెందినవారు. తెలుగు చలన చిత్రాలు ఏ విధంగా తీస్తే ప్రజల హృదయాలలో చిరకాలం ముద్ర వేస్తాయో ఆయనకు బాగా తెలుసు. పురాణాలు, జానపదగాథలు, సమసమాజం ఆయనకు మంచి కథా వస్తువులు. వాటినుండి సర్గీయ పుల్లయ్య నేర్పుతో కథలను కూర్చు చేసేవారు. సామాన్య మానవుడికి ఆయన చిత్రాలు చిరస్మరణీయంగాను, విజ్ఞానాత్మకంగాను ఉండేవి. అని ముఖ్యమంత్రి తన సానుభూతిని పుల్లయ్య భార్య ఎకనాటి ప్రసిద్ధనటి శ్రీమతి శాంతకుమారికి, కుటుంబ సభ్యులకు తెలిపారు.

## 'లోక్‌ప్రేమ్' జలప్రవేశం

విశాఖపట్నం, మే 29 :

భారత నౌకా సంస్థ కోసం యిక్కడి హిందుస్తాన్ షిప్‌యార్డులో నిర్మించిన భారీ నౌక ఎం.వి. లోక్‌ప్రేమ్‌ను కేంద్ర మంత్రి శ్రీ రాజేష్ పైలట్ భార్య శ్రీమతి రమా పైలట్ జలప్రవేశం చేయించారు.

నౌకా నిర్మాణ కేంద్రం కార్మికులు కష్టించి పనిచేస్తూ సకాలంలో నౌకల నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి శ్రీ రాజేష్ పైలట్ కోరారు. స్వదేశీ నౌకా నిర్మాణ కేంద్రాలకు ప్రభుత్వం లోన్లు ఇవ్వడం నిలిపివేయడానికి టెర్రరిస్టులకు డబ్బు ఇస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌కు కూడా చెప్పమనండి" అని భారత హైకమీషనర్‌తో అన్నట్టు 'సన్' వ్రాసింది.

దేశంలో ప్రస్తుతం 40 బ్యాట్లింగ్ ప్లాంట్లు వున్నాయని, మరో 40 ప్లాంట్లను ఏర్పాటు చేసే యోచన వుందనీ ఆయన తెల్పారు.

అమృతసర్, మే 29 :

హర్యానా శాసనసభ ఎన్నికలలో జనతాపార్టీకి మద్దతు ఇవ్వడానికి యునైటెడ్ అకాలీదళ్ నిర్ణయించుకొన్నట్టు పార్టీ శాసనసభ పక్షం నాయకుడు శ్రీ అమ్రిందర్ సింగ్ అకాలీదళ్ తాత్కాలిక ప్రధాన పూజారి బ్రిగేడియర్ దర్శన్‌సింగ్‌కు తెలియజేశారు.

## జూలై 5న ఉప ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 29 :

ఆంధ్రప్రదేశ్‌లో తాడేపల్లిగూడెం, ఆలూరు (ఎస్.సి.) నియోజకవర్గాలనుండి, అసెంబ్లీకి ఉపఎన్నికలు జూలై 5న జరుపుతున్నట్లు ఎన్నికల సంఘం శుక్రవారం ప్రకటించింది.

నామినేషన్‌లు వేయవలసిందిగా కోరుతూ జూన్ 4న నోటిఫికేషన్ జారీ అవుతుంది. నామినేషన్‌లు వేసేందుకు ఆఖరు తేదీ జూన్11.

శ్రీ వై. నారాయణస్వామి శ్రీ మసాల శ్రీరన్న రాజీనామా యివ్వడంవల్ల ఈ ఉపఎన్నికలు జరుగుతున్నాయి.

## చమురు వెలికితీతకు త్వరలో అంతర్జాతీయ కంపెనీలతో ఒప్పందం

విశాఖపట్నం, మే 29 :

దేశంలో చమురు వెలికితీతకు ఏడు అంతర్జాతీయ కంపెనీలతో సాగిస్తున్న సంప్రదింపులు ఒక కొలిక్కి వచ్చాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సహాయమంత్రి శ్రీ బ్రహ్మానంద్ యిక్కడ చెప్పారు. జూన్‌లో ఆ కంపెనీలతో వొప్పందాలు జరగవచ్చునని ఆయన అన్నారు.

శ్రీబ్రహ్మానంద్ ఊక్కడ ఎల్‌పిజి బాట్లింగ్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

## డిగ్రీ తరగతులకు రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి సిలబస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 29 :

1987-88 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో డిగ్రీ మొదటి ఏడాది ఉమ్మడి పాఠ్య ప్రణాళిక అమలు చేయబడుతుంది.

విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, కళాశాల యాజమాన్యాల ప్రతినిధులు ఈనెల 27న జాబిలీ హాలులో సమావేశమై ఉన్నత విద్యాభివృద్ధికి అనేక సిఫార్సులు చేశారు.

ఈ సిఫార్సులను ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా పరిషత్ ఆమోదించినట్లు పరిషత్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. రామకృష్ణారావు తెలిపారు.

ప్రతివిద్యా సంవత్సరం ఇచ్చిరంగా జూలై1న తరగతులు మార్చినెలాఖరులో అంతమవాలని, విద్యా సంవత్సరాన్ని రెండుసెమిస్టర్లుగా విభజించి రెండుసెమిస్టర్లకు మధ్యనవంబర్‌లో 30రోజులు సెలవులు ఇచ్చి ఆ సెలవులలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

అన్ని విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు ఒకే రకమైన పనిభారం. ఉపాధ్యాయులకు విశ్వ విద్యాలయ విభాగం సంఘం సూచించిన పనిభారం ఇచ్చిరంగా అమలు జరపాలని ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరింది.

ఒక విశ్వవిద్యాలయంలో కొంతకాలం చదివిన విద్యార్థి మరో విశ్వవిద్యాలయంలో తన విద్యను కొనసాగించడానికి అన్ని విశ్వవిద్యాలయాల్లో బి.ఎ, బి.ఎస్.సి, బి.కాం మొదటి సంవత్సరం కోర్సులలో ఉమ్మడి పాఠ్య ప్రణాళికను వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేయాలని ఈ

(మిగతా 2 వ పేజీలో)

# డిగ్రీ తరగతులకు రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి సిలబస్

(1 వ పేజీ తరువాయి)

సమావేశం నిర్ణయించింది.

శ్రీ రామకృష్ణారావు శుక్రవారం సమావేశ నిర్ణయాలను పత్రికలవారికి వివరిస్తూ, ఈ సమావేశ తీర్మానాలను అయా విశ్వవిద్యాలయాలు అకడిమిక్ సెనేట్లు ఆమోదం పొంది అమలు చేయవలసి ఉంటుందనీ, ఈ నిపాదనలను విధిగా అమలు చేయాలని విశ్వవిద్యాలయాలను ఆదేశించే చట్టబద్ధమైన అధికారం ఉన్నత విద్యా పరిషత్‌కు లేదని తెలిపారు.

అన్ని విశ్వవిద్యాలయాలలో పెడేడ్‌కాం 60నిముషాలు ఉండాలనీ, ప్రతి విద్యార్థి వారానికి 24గంటలు విధిగా బోధన క్లాస్‌లకు హాజరు కావాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ప్రతి విద్యాసంవత్సరం రెండు సెమిస్టర్లుగా విభజించి సంవత్సరంలో కనీసం 180రోజులు బోధన జరపాలని నిర్ణయించినట్లు శ్రీ రామకృష్ణారావు తెలిపారు.

సమ్మెలు, ఆందోళనల వల్ల విద్యా సంవత్సరానికి విఘాతం ఏర్పడిన పక్షంలో ఆ విశ్వవిద్యాలయం తప్పనిసరిగా విద్యా సంవత్సరం పొడిగించి, 180 బోధన రోజులను అమలు జరపవలసి ఉంటుంది.

లెక్చరర్లు వారంలో 16 గంటలు లెక్చర్లు ఇవ్వాలనీ, వారానికి మొత్తం 40 గంటలు పనిచేయాలని నిర్ణయించబడింది.

విద్యార్థులు విద్యార్జన చేస్తున్న సమయంలోనే డబ్బు సంపాదన చేసే పథకాన్ని అమలు చేయవలసిన విధానాన్ని రూపొందించేందుకు, కళాశాలలో అవసరమైన వసతుల కల్పనకు, ఉన్న వసతులను సక్రమంగా వినియోగించుకోడానికి తగు సూచనలు చేసేందుకు ఒక సంఘాన్ని నియమించాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఉన్నత విద్యా పరిషత్ ఏర్పాటు వల్ల విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి హరించబడిందని వచ్చే విమర్శలను శ్రీ రావు ఖండిస్తూ, విశ్వవిద్యాలయాలకు ఉన్నతాధికారాలు, వాటి అధికారాలను పెంచడానికి పరిషత్ ఏ విధంగా సహాయపడగలదో నిపాదన చేసేందుకు మరో సంఘాన్ని నియమించాలని నిర్ణయించారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు నాయకత్వాన నియమించే ఈ సంఘంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులు సభ్యులుగా ఉంటారు.

కొత్త కళాశాలల ప్రారంభానికి మార్గదర్శక సూత్రాలను రూపొందించడానికి ఉస్మానియ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ నవనీతరావు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ బి.వి. రామారావు ఉన్నత విద్యాపరిషత్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ తాపర్ నిజాంలతో మరొక సంఘం నియమించబడింది. పరిషత్ తదుపరి సమావేశంలోగా ఈ సంఘం తన నివేదికనుఅందజేస్తుంది.

ప్రభుత్వ కళాశాలల యాజమాన్యంలో పాఠులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు, కళాశాల నిర్వహణకు నిధుల సమీకరణకు నిపాదనలు చేసేందుకు కోరమండల్ ఫెర్టిలైజర్స్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. ఆర్. కృష్ణయ్య అధ్యక్షతన మరో సంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

అన్ని విశ్వ విద్యాలయాలలో ఉన్న వనరులతో గ్రంథాలయాలకు తెప్పించే విదేశీ జర్నల్స్‌ను క్రమబద్ధం చేసేందుకు ఢిల్లీవిశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మంగళ అధ్యక్షతన మరో సంఘం నియమిస్తారు. ఆంధ్ర, ఉస్మానియా, శ్రీవెంకటేశ్వర, నాగార్జున విశ్వవిద్యాలయాల లైబ్రేరియన్లు ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు. జర్నల్స్‌కు ఏటా కోటిరూపాయలు వెచ్చిస్తున్నారని ఇదే మొత్తంతో మరిన్ని జర్నల్స్ తెప్పించడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని అరు విశ్వవిద్యాలయాలకు 7వ ప్రణాళిక ప్రతిపాదనలు అమలుకు రాష్ట్రప్రభుత్వ వాటాగా ఇవ్వవలసిన దాదాపు రు. 3 కోట్లు విడుదల చేయాలని ఉన్నత విద్యా పరిషత్ నిర్ణయించినట్లు శ్రీ రావు చెప్పారు.

బి.ఎస్.సి.లో కంప్యూటర్ కోర్సులు ప్రవేశ పెట్టాలను కొంటున్నామనీ, ఇందుకై రు. 2 కోట్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. పీజీస్ లెక్చరర్లకు కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇస్తారు.

87-88 విద్యా సంవత్సరంలో కొత్తగా నియమింపబడిన ఉపాధ్యాయులకు శిక్షణ సర్వీసులో ఉన్నే లెక్చరర్లకు పునశ్చరణ తరగతులు ఇచ్చేందుకు విజయవాడలో ఒకటి రాష్ట్రంలో మరొక శిక్షణా సంస్థలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

దేశంలో ఏ రాష్ట్రం ఖర్చు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యకు ఏటా రు. 132 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.

## మక్కామసీదులో ప్రార్థనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 29:

రంజాన్ పండుగ సందర్భంగా ఆదివారం శుక్రవారం నాడు నగరంలోని మక్కామసీదులో 12 వేల మంది ముస్లింలు ప్రార్థనలు జరిపారు. ఈ ప్రార్థనా సమావేశానికి పార్లమెంటుసభ్యుడు మజ్లిస్ నాయకుడు శ్రీ సలావుద్దీన్ ఒవైసీ హాజరుకాలేదు. మజ్లిస్ తరపున శ్రీ దాదర్ ఆగా జమాయితే ఇస్లాం అప్ ఇండియా తరపున కొందరు నాయకులు ప్రార్థనలలో పాల్గొన్నారు. కర్నూలు, అదిలాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ ఖమ్మం పట్టణాలలో ఈరోజు ప్రార్థనలు జరిపినట్లు వార్తలు అందాయి.

## చంద్రబాబు సంతాపం

మాజీ ప్రధాన మంత్రి, లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ మరణంతో దేశం ఒక సీనియర్ రాజకీయ నేతను కోల్పోయిందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ మరణం వల్ల శ్రీ బాబు ప్రగాఢ సంతాపాన్నివ్యక్తం చేస్తూ శ్రీ సింగ్ సుదీర్ఘ పదవులలో దేశానికి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ, ముఖ్యంగా వ్యవసాయదారుల సంక్షేమానికి అవిరళ కృషి జరిపారన్నారు.

శ్రీ చరణ్‌సింగ్‌భార్య, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులకు శ్రీ నాయుడు సానుభూతిని వ్యక్తం చేశారు.

# భారత రైతుల ప్రతినిధి చరణ్‌సింగ్

న్యూఢిల్లీ, మే 29:

శ్రీచరణ్‌సింగ్ భారతరైతుల ప్రతినిధి అని ఉపరాష్ట్రపతి శ్రీఆర్. వెంకట్రామన్ అన్నారు.

జనతా, లోక్‌దళ్, సీపిఐ, తదితర రాజకీయ పార్టీలు, అయా రాష్ట్రాల ముఖ్య మంత్రులు, గవర్నర్లు, తమ సంతాప సందేశాలు పంపారు.

ప్రణాళికాసంఘం డిప్యూటీ చైర్మన్ డాక్టర్ మన్మోహన్‌సింగ్ శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రముఖ స్వాతంత్ర్యయోధుడిగా పేర్కొన్నారు. కేంద్రమంత్రి శ్రీ భజన్‌లాల్ శ్రీచరణ్‌ను అసలయిన గాంధేయవాదిగా అభివర్ణించారు.

శ్రీ చరణ్‌సింగ్‌ను దేశం "భూమి పుత్రుడు"గా గుర్తు పెట్టుకుంటుందని మాజీ కేంద్రమంత్రి శ్రీ వి. పి. అన్నారు. శ్రీ సింగ్ మరణం గ్రామీణ వేదనకు తీరని లోటు అని మాజీ లోక్‌దళ్ నాయకుడు, ప్రస్తుత కాంగ్రెస్(ఐ) ఎం.పి. శ్రీ సత్‌పాల్ మాలిక్ అన్నారు. శ్రీ సింగ్‌కు దేశం అర్థిక కార్యక్రమాలపట్ల దృఢమైన అభిప్రాయాలుండేవని. ఆయనది మక్కుసూటి మనస్తత్వమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు అన్నారు. దేశం గొప్ప దేశభక్తుణ్ణి కోల్పోయిందని హింయాస్తానీ ఆందోళన కన్వీనరు శ్రీ మధుమేహతా అన్నారు.

## బహుగుణ సూచన

రాజ్‌ఘాట్‌సమాధియాయంలో శ్రీ చరణ్‌సింగ్‌కు అంత్యక్రియలు జరిపించాలని లోక్‌దళ్ (బి) నాయకుడు శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ప్రధానికి రాసిన లేఖలో సూచించారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలను ఖచ్చితంగా అవలంబించిన శ్రీ సింగ్‌కు అంతిమ క్రియలను గాంధీ సమాధి ప్రాంతంలో జరపటం ఉచితంగా ఉంటుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.పి. మౌర్య అభిప్రాయపడ్డారు. దేశ వ్యవసాయ రంగంపట్ల అమిత శ్రద్ధాసక్తులు కనబరచిన శ్రీ సింగ్ స్మృతి చిహ్నంగా హిస్సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి శ్రీ చరణ్‌సింగ్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్టు హర్యానా లోక్‌దళ్ (బి) నాయకులు శ్రీ దేవీలాల్ అన్నారు.

## రైతులకు తీరనినష్టం: వెంగళరావు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 29:

మాజీ ప్రధాని, లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ మరణం రైతులకు తీరనినష్టమని కేంద్ర పరిశ్రమల మంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ మృతికి శ్రీవెంగళరావు తీవ్ర సంతాపం వ్యక్తంచేస్తూ శ్రీ సింగ్ రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత పదవులను అధిష్టించి ప్రధాన మంత్రి అయ్యారని పేర్కొన్నారు.

శ్రీ సింగ్ రైతులపై ఎక్సైజుజు సుంకాన్ని రద్దుచేసి రైతులకు మహోపకారం చేసిన రైతు బాంధవుడనీ, ఈ విషయాన్ని క్షేత్రులోకం ఎప్పటికీ విస్మరించదని శ్రీ రావు తమ సంతాపసందేశంలో శ్లాఘించారు.

శ్రీ సింగ్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

## గవర్నర్ సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 29:

మాజీ ప్రధాని దివంగత చరణ్‌సింగ్ దేశానికి చేసిన అనుంటిత సేవ ప్రజలు మరువ రానివని దీక్ష పట్టుదల దృఢ సంకల్పంగల చరణ్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి ఒక సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన మరణ వార్త విని దిగ్భ్రాంతిని చెందానని గవర్నర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వాతావరణం

హైదరాబాద్:

| | |
|---|---|
| గరిష్ఠ ఉష్ణోగ్రత | 40 సె.డి. |
| కనిష్ఠ ఉష్ణోగ్రత | 27 ,, |
| గాలిలో తేమ | 27 శాతం |
| విజయవాడ | 41 సె.డి. |

# సహకార ఎన్నికలకు తె. దే. వ్యూహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 29:

వచ్చేనెల సహకార సంఘాలకు జరుగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మద్దతుదార్లు కైవసం చేసుకోవాలనే ప్రయత్నాలలో భాగంగా మూడు రోజుల మినీమహానాడు చర్చలకు, వ్యూహానికి వేదికగా రూపుదాల్చింది.

ఈ సమావేశాలలో పార్టీ సంస్థాగత వ్యవహారాలు, జిల్లా ప్రజా పరిషత్, మండలాల అధ్యక్షుల విధులు, కర్తవ్యాలు, ఆర్థిక పరమైన అధికారాలతోపాటు, ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల సమీక్షతోపాటు రానున్న సహకార సంఘం ఎన్నికలపట్ల దేశం కార్యకర్తలు, నాయకులు అనుసరించవలసిన వ్యూహాలనుకూడా చర్చించడం జరిగిందని తె. దే. పార్టీ నాయకులు కొందరు చెప్పారు.

గండిపేటలో పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్టీ రామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు జిల్లాల వారిగా మంత్రులు, ఎమ్మెల్యేలు, జి.ప్ర.ప. అధ్యక్షులు, మం. ప్ర. ప. అధ్యక్షులతో చర్చలు జరిపారని తెలిసింది.

ఇటీవల స్థానిక సంస్థలలో తె.దే. ఊహించినంత విధంగా ఘన విజయం సాధించక పోవటంపట్ల పార్టీ అధిష్ఠాన వర్గం ఈచర్చలలోఆవేదనను వ్యక్తం చేసిందని తెలిసింది. ప్రస్తుతం దేశంలోను రాష్ట్రంలోను నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా సహకార సంఘాలకు జరుగనున్న ఎన్నికలు తె. దే. పార్టీ రాజకీయ భవిష్యత్‌కు గీటురాయిగా రూపుదాల్చ నున్నవని పార్టీ అధ్యక్షుడు ఈ సమావేశంలో అన్నారని తెలిసింది.

సహకార సంఘాల ఎన్నికలలో తె.దే. విజయం సాధించే బాధ్యతలను జిల్లాల మంత్రులకు అప్పచెప్పారని, అదేవిధంగా ప్రచార బాధ్యతలను ఎమ్మెల్యేలు, జి.ప్ర.ప., మం. ప్ర.ప. అధ్యక్షులకు అప్పచెప్పారని ఈ సమావేశానికి హాజరైన ఒక జి.ప.ప. అధ్యక్షుడు తెలిపారు.

ఇప్పటికే సాంఘిక సహకార బాంకులు పార్టీకి చెందిన వారి చేతులలో పున్నందున ఈ ఎన్నికలలో మెజారిటీ స్థానాలు పార్టీకి చెందిన వారికే చేజిక్కించుకునే లాగున వ్యూహం రూపొందించాలని ఎన్టీఆర్. పార్టీ నాయకులను కోరారని తెలిసింది.

ఈ ఎన్నికలలో పార్టీ ప్రచారంలో పాటు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చే బాధ్యతను కూడా మంత్రులకు, ఎమ్మెల్యేలకు అప్పచెప్పినట్లు తెలిసింది. దానికి రోడు పోటీ చేసే అభ్యర్థులు కూడా కొంత మేరకు ఆర్థిక భారాన్ని వహించ వలసి ఉంటుందని ఈ సమావేశంలో పార్టీ అధిష్ఠానవర్గం వివరించినట్లు తెలిసింది.

సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించి పార్టీ యంత్రాంగం పని చేస్తున్న తీరుతెన్నులను మంత్రులు, పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి వివరించినట్లు ఒకమంత్రి తెలిపారు.

ఇటీవల మంత్రులు జిల్లాలలో పర్యటించి ఎన్నికలలో పార్టీ విజయావకాశాలను గూర్చి ప్రాథమిక నివేదికలు అధిష్ఠానవర్గానికి సమర్పించినట్లు ఆయన చెప్పారు.

ఇటీవల స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికలలో పార్టీకి కోటగోడలుగాఉన్న కొన్ని జిల్లాలలో పార్టీ దుడిచి పెట్టుకొని పోవడానికిగల కారణాలనుద్దేశించి పెట్టుకుని బలహీనవర్గాల వారికి మరింత ప్రాధాన్యతనిచ్చి వారిపట్ల దాంభికం చెక్కుచెదరకుండా పనియోగించుకోవాలని ఈ సమావేశాలలో మంత్రులను, ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి కోరారని తెలిసింది.

సహకార సంఘం ఎన్నికలలో పార్టీలో ముఠా తగాదాలకు తావులేకుండా విజయానికి సంబంధించి బాధ్యతలను ప్రతి ఒక్కడు సమిష్టిగా స్వీకరించి కలసికట్టుగా పనిచేయాలని, గ్రామస్థాయిలో ఇంటింటికి ప్రచారానికి వెళ్ళి తె.దే. ప్రభుత్వ కార్యక్రమాలను వివరించవలసిందిగా పార్టీ అధ్యక్షుడు కోరారని పార్టీ వర్గాల వారు అన్నారు.

## రష్యా విమానం దారి మళ్లింపు

మాస్కో, మే 29:

ఉద్యోగం నుండి తొలగింపబడిన ఎలో ఫ్లాట్ ఉద్యోగి స్విట్జర్లాండ్ గుడువారంనాడు ఒక అంబాసిడర్-2 ప్రయాణికుల విమానం దారి మళ్లింపనున్నదాన్నట్టు గుర్తించారు.

తెంపేళ్ల క్రితం ఉద్యోగం పోయినప్పటి నుండి అతడు డ్రగ్ మాఫియా కార్యకలాపాలలో జీవిస్తున్నాడు. అతడు యీ విమానాన్ని స్వీడన్‌కు మళ్లించాడు. అతడిని తదుపరి అప్పగించాలని, విమానాన్ని తిరిగి పంపాలని రష్యా స్వీడన్ అధికారులను కోరింది.

## పండగరీ, మే 29:

పంజాబు రాష్ట్రాంలో దారి దోపిడీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించే కృషిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఐ. జి. (సి.ఆర్.పి.ఎఫ్.) శ్రీ కె. పి. ఎస్. గిల్‌ను అరనపు పోలీసు డైరెక్టర్ జనరల్‌గా నియమించింది.

# తె.దే.తో తెగతెంపులు: మార్క్సిస్టులకు సి.పి.ఐ.విజ్ఞప్తి

(ఆంధ్రక్షేత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 29:

తెలుగు దేశం ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు అమలు చేస్తున్నందున ఇప్పటికైనా ఆ పార్టీలో "అవకాశవాద రాజకీయ స్నేహాన్ని విరమించి రాష్ట్రంలో వామపక్ష ఐక్యతకు కృషి చేయవలసిందిగా సి.పి.ఎం పార్టీకి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రకార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

శ్రీ పొట్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ నెల 27-28 తేదీలలో జరిగిన సి.పి.ఐ కార్యవర్గ సమావేశ తీర్మానాలను పార్టీ కార్యదర్శి శ్రీఎన్. గిరిప్రసాద్ శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిఅయిన రెండు నెలల కాలంలోనే రాష్ట్రప్రభుత్వం దొడ్డిదారిన ప్రజలపై పెద్దఎత్తున పన్నులు విధించిన విధానాన్ని సి.పి.ఐ. కార్యవర్గం తీవ్రంగా నిరసించింది.

పురపాలక సంఘాలలో ప్రవేశ పన్ను విధింపు, ఆర్టీసీ బస్ చార్జీల పెంపు, డీజిల్, పెట్రోలు, వంట గ్యాస్‌పై అమ్మకం పన్ను పెంపు, వ్యవసాయదారులపై నీటి తీరువా రెట్టింపు, ప్రభుత్వ అనుపత్రంలో ఫీజులు వసూలు వంటి ప్రభుత్వ చర్యలను ఈ సమావేశం తీవ్రంగా వ్యతిరేకించింది.

నీటితీరువాను రెట్టింపు చేస్తూప్రవేశపెట్టిన బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలన్న ప్రతిపక్ష సభ్యులకోర్కెను త్రోసిపుచ్చిన ముఖ్యమంత్రి ఈ అంశంపై ప్రజాభిప్రాయ సేకరణకు పెట్టడం రానున్న సహకార సంఘాల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలను మోసగించడానికి అదే వాటకం తప్ప మరేమీకాదని శ్రీ గిరిప్రసాద్ విమర్శించారు.

ప్రస్తుతం అమలులోగల గ్రామ పంచాయతీ వ్యవస్థను రద్దుచేసి స్థానిక పాలనా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదన ప్రజల సంక్షేమానికి చేసేదిగాదనీ, ముఖ్యమంత్రి తన సుబేదారులను క్రింది స్థాయిలో పెట్టుకోవడానికే ఉపయోగపడుతుందని ఆయన ఆరోపించారు. స్వయం శక్తిపై నిలబడలేని మరీచిన్న పంచాయతీలను ప్రక్క పంచాయతీలలో విలీనం చేస్తే తమకు అభ్యంతరంలేదని శ్రీ శివప్రసాద్ అన్నారు.

కేంద్రంలోని శ్రీ రాజీవ్ ప్రభుత్వం బహుళజాతి సంస్థలను ప్రోత్సహించడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంవంటి విధానాలవల్లనే దేశంలో అస్థిరత్వం ఎర్పడుతోందని శ్రీ గిరిప్రసాద్ అంటూ, దేశభద్రతకు కాంగ్రెస్ తన పంథాను మార్చుకోవాలన్నారు.

రాజకీయాల నుండి మతాన్ని వేరు చేయాలని తమపార్టీమొదటినుండీవరిస్తూ వస్తోందని ఆయన చెబుతూ, ఎన్నికలలో ప్రయోజనం పొందడానికి కాంగ్రెస్ పార్టీ మతతత్వ పార్టీలతో పొత్తుపెట్టుకోవడాన్ని ఈ పార్టీ ఖండించింది.

కాంగ్రెసేతర ప్రతిపక్షం సమావేశాన్ని ప్రస్తావిస్తూ తెలుగుదేశం పార్టీ వంటి బూర్జువాపార్టీలు జాతీయస్థాయిలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రతిపక్షం సమాన్యాన్ని ఏర్పాటు చేయడాన్ని తమ పార్టీ నిర్ద్వంద్వంగా తిరస్కరించినట్లు శ్రీ గిరిప్రసాద్ స్పష్టంచేశారు.

1984లో కంకర్తాలో జరిగిన ప్రతిపక్షం సమావేశంలో భూ సంస్కరణంను అమలు చేసే తీర్మానంలో సంతకం పెట్టిన ముఖ్యమంత్రి శ్రీ రామారావు హైదరాబాదు తిరిగి రాగానే భూసంస్కరణల అమలును తిరస్కరించడాన్ని బట్టి రాష్ట్రంలో భూసంస్కరణలు అమలు చేయాలనే కోర్కె ఆయనకు ఏకోరానా లేదన్నది తేటతెల్లమైందని ఆయన విమర్శించారు.

# చరణ్ యింటికి త్రిపాఠీ, సంజీవరెడ్డి

న్యూఢిల్లీ, మే 29:

మాజీ ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ మంత్రిగా, ఎం. పి.గా, ప్రధానిగా నివసించిన డుగ్లక్ రోడ్‌లోని యింటికి నేటి ఉదయం అనేక మంది రైతు, పార్టీనాయకులు, కార్యకర్తలు వచ్చి ఆయన లౌకిక దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆయన యింటికి ముందుగా వచ్చిన వారిలో కాంగ్రెస్(ఐ) మాజీ కార్యనిర్వాహకాధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ, తన పూర్తి అధికారాలను వినియోగించి శ్రీ చరణ్‌సింగ్‌ను ప్రధానిగా నియమించిన అప్పటి రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి, పలువురు కేంద్రమంత్రులు, లోక్‌సభ స్పీకర్ శ్రీ జక్కర్ వున్నారు.

శ్రీ చరణ్‌సింగ్ లౌకిక దేహాన్ని సందర్శించడానికి వస్తున్న ప్రజా వాహినిని అదుపు చేయటానికి పోలీసులు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## వాజ్‌పేయి సంతాపం

శ్రీ చరణ్‌సింగ్ "గ్రామీణ భారత దేశం మూర్తీభవించిన వ్యక్తి" అని బి. జె. పి. నాయకుడు శ్రీ వాజ్‌పేయి ప్రస్తుతించారు. ఆయన మరణంతో రైతులు, వెనుకబడిన తరగతులవారూ బలమైన ప్రతినిధిని కోల్పోయారని శ్రీ వాజ్‌పేయి అన్నారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. ఆర్ తన సంతాప సందేశంలో శ్రీ చరణ్‌సింగ్ మృతితో భారత రాజకీయ రంగం నుండి గొప్ప వ్యక్తిత్వంగల నాయకుడు నిష్క్రమించాడని విచారం వ్యక్తం చేశారు.

"శ్రీ చరణ్ మృతి దేశానికి, ముఖ్యంగా జాట్‌వర్గానికి తీరని లోటు" అని ఎ. ఐ. డి. ఎం. కె పార్టీ విచారం వ్యక్తం చేసింది. పార్లమెంటులో పార్టీ నాయకుడు శ్రీ కొండపేటి సంతాప ప్రకటనలో దేశం గొప్ప రాజకీయ నేతను కోల్పోయిందని అన్నారు.

## అస్సాంలో విచారం

అస్సాం ప్రజలు శ్రీ చరణ్ సింగ్ మృతికి సంతాప సూచకంగా అనేక సంతాప సభలు జరిపారు.

అస్సాం, మేఘాలయ గవర్నర్ శ్రీ భీష్మనారాయణ్‌సింగ్ తన సంతాప సందేశంలో శ్రీ చరణ్ సింగ్ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల కుమార్ మహంతా, హోం మంత్రి శ్రీ భృగుకుమార్ పుకాన్, రాష్ట్ర జనతా అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీచరణ్ సింగ్ మృతికి సంతాపం తెలిపారు.

## తెలుగురైతు సంతాపం

హైదరాబాద్, మే 29:

మాజీ ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ మృతికి రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షుడు శ్రీ బద్దం నర్సారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ బమ్మిడి నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి డాయలమంచిలి బాబాజీ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

శ్రీ చరణ్‌సింగ్ రైతుజనశ్రేయోభిలాషిగా, అయన సల్పిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. శ్రీ సింగ్ మృతివల్ల రైతులకు తీరని లోటు వాటిల్లిందని వారు విచారం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర సిబ్బందికి మాస్టర్ స్కేలు: ఎన్జీవోల సంఘం సూచన

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మే 29:

ప్రభుత్వ సిబ్బంది వేతనాలలోగల వ్యత్యాసాలను తొలగిస్తూ, వేతన స్కేళ్ళను రీగ్రూప్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.వో.ల సంఘం రాష్ట్ర ప్రభుత్వ రీగ్రూపింగ్ వ్యత్యాసాల సంఘ అధ్యక్షుడు శ్రీ కె.వి. సత్యనారాయణకు సమగ్ర నివేదికను సమర్పించింది.

గత నివేదికమాదిరిగాకుండా అన్ని ప్రభుత్వ శాఖలలోని లక్షలాది ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓల సంఘం ఒక మాస్టర్ స్కేలును సూచించింది. ఈ స్కేలు ఇదే: 740-15-770-20-810-25-910-30-1000-35-1035-40-1235-50-1335-50-1515-70-1935-80-2255-90-2225-100-2625-110-2735-120-2855-130-2985-140-3545-150-5495.

ఎన్.జి.ఓ.ల సంఘ అధ్యక్షుడు శ్రీ జి.ఎం. కాశీవిశ్వనాథం, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సాంబిరెడ్డి, కార్యదర్శులు శ్రీ వి. రంగయ్య, పి.ఎం. దాస్, గుంటూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటేశ్వరరావులు శ్రీ సత్యనారాయణను గురువారం కలుసుకొన్నారు.

ఈ మాస్టర్ స్కేలును అమలుచేస్తే వ్యత్యాసాలన్నీ తొలగిపోతాయనీ, దీని వల్ల ప్రభుత్వానికి దు 3కోట్లకు మించి ఖర్చు కాదనీ శ్రీ కాశీవిశ్వనాథం, శ్రీ సాంబిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్థరహితమైన తీర్మానం: రోశయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 29:

కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయంలో సర్కారియా కమీషన్ నివేదికను కేంద్రం ప్రచురించకుండా జాప్యం చేస్తున్నదని తెలుగుదేశంపార్టీ మినీ మహానాడు సమావేశాలలో ఒక తీర్మానం ఆమోదించిందని కొన్ని పత్రికలలో ప్రచురితమైన వార్తనుబట్టి చూస్తుంటే తెలుగుదేశం పార్టీకి విషయపరిజ్ఞానం ఎంతుందో విదితమవుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో అన్నారు.

ఇంతకంటె అయోమయం, అర్థరహితమైన తీర్మానం మరొకటిలేదని శ్రీ రోశయ్య అన్నారు. సర్కారియా కమీషన్ ఇంతవరకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించలేదని నివేదిక సమర్పించడానికి వ్యవధి కావాలని కోరి గడువు ఇటీవలే పొడిగించుకున్నారని శ్రీ రోశయ్య ఈ ప్రకటనలో వివరించారు.

ఇది ఒక రాష్ట్ర పార్టీకి తెలియకపోయినా ఒక పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి, అరాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అయినప్పుడు ఈ మాత్రం కనీస సమాచారం లేకుండా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే దురుద్దేశంతో వీధి కెక్కడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆయన అన్నారు.

ఈ తీర్మానం, కేంద్ర ప్రభుత్వంపై ప్రజలలో విద్వేషాన్ని రెచ్చగొట్టే ఉద్దేశం వ్యక్తం అవుతుండేగాని మరొకటి కాదని ఆయన ఈ ప్రకటనలో అన్నారు.

# భూ బకాసురుడు ఎన్టీఆర్: వెంకటస్వామి

వరంగల్లు, మే 29:

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భూములు కబ్జా చేసిన వారిపై దర్యాప్తు చేస్తామని ముఖ్య మంత్రి చేసిన ప్రకటనకు కాంగ్రెస్ వాదులు భయపడ నక్కరలేదని, అయితే యీ విచారణను ముఖ్య మంత్రికి "నైతికత" కాస్తే శ్రీ వల్లా కొండయ్య కాక సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత చేయించాలని కాంగ్రెస్ నాయకుడు శ్రీ జి. వెంకటస్వామి అన్నారు.

వరంగల్లు జిల్లా కాంగ్రెస్ (ఐ) సదస్సులో ఆయన ప్రసంగించారు. జిల్లా కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ జి. మాధవరెడ్డి అధ్యక్షత వహించారు. హైదరాబాదు నగరశివార్లలోదాదాపు 300 ఎకరాల భూమి శ్రీ ఎన్టీఆర్ చుట్టు పక్కాలం అదీనంలో వుందని, నిజానికి భూబకాసురుడు శ్రీ ఎన్టీఆర్ మాత్రమేనని శ్రీ వెంకటస్వామి ఆరోపించారు.

1952-72 మధ్య కాంగ్రెస్ నాయకులు ప్రజలకు కోట్ల ర

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి


## దక్షిణ మధ్య రైల్వే

హెడ్ క్వార్టర్స్ వర్క్స్ కన్‌స్ట్రక్షన్ బ్రాంచ్,
సికింద్రాబాద్-500371 ఏ.పి. తేదీ 18-5-87

### ప్రకటించిన టెండర్ నం. W/Con/2/87

వెంటనే అవసరమైన యీ క్రింది ట్రాక్ సామగ్రిని తయారుచేసి, సరఫరా చేయుటకు తయారు దాన్ల నుండి సీలుచేసిన టెండర్లు యీ క్రింది సంతకం దారునిచే కోరబడుచున్నవి.

| Sl. No. | Tender No. & description of Material | Quantity | Earnest money | Cost of tender form including postage of Rs. 10/- | Period of completion after receipt of order | Tender due on |
|---|---|---|---|---|---|---|
| | | | Rs. | Rs. | In months | |
| 1. | W.con. 503/TB/46/ST. M.S. tie bars for B.G. C.I. sleepers to RDSO Drg. No. T. 404 (M) Alt. Nil and IRS Specification No. T-8-66 (upto and including Cerrigendum Slip of March, 1978. | 96,400 Nos. | 96,400/- | 60.00 +3.00 S.T. | 5 | 6.7.87 |
| 2. | W.con. 503/FBN/147/S.T. Fish bolts and nuts for 52Kg. and B.S.No. 90 'R' Rails to Drg. No.T. 11501 Alt. 2 specification IRS T. 23/67- Corrigendum No. 3 of Feb. 82. | 170 M/TS | 17,000/- | 50.00 +2.00 S.T. | 5 | 6.7.87 |
| 3. | W.con 503/Cotters/148/ST M.S. Split cotters for C.I. sleepers to RDSO Drg. No.T. 401(M) and IRS specification No. T.8.86 upto and including Corrigendum No. 5 of March, 1978; | 6,91,400 Nos. | 20,800/- | 60.00 +3.00 S.T. | 6 | 7.7.87 |
| 4. | W.con. 503/SK/149/ST. Two-way keys for 52 kg. and B.S. No. 75 'R' and 90 'R' to RDSO Drg. No. T. 405 (M) with Alt. No. 2 and IRS specification No. T. 66 Corrigendum No. 3 of september 1973. | 2,53,800 Nos. | 10,200/- | 50.00 +2.00 S.T. | 4 | 7.7.87 |
| 5. | W.con. 503/RS/150/ST. Rail screws 22mm. dia and 135mm. long to RDSO Drg. No.T. 10675 IRS specification IRS T-16. | 162,400 Nos. | 9,800/- | 40.00 +2.00 S.T. | 3 | 8.7.87 |
| 6. | W.Con.503/PS/151/ST. Flate screws 20mm. dia and 135mm. long to Drg. No. RDSO/T. 10678 specification No. IRS. T-16 | 1.21,700 Nos. | 4,900/- | 30.00 +2.00 S.T | 3 | 8.7.87 |
| 7. | W.Con.503/SPLB/152/ST Adjustable self reversing spring point lever boxes R/S type with still handle to M/s GKW's Drg. No. AE 22957 Alt 4 with pull rod to Drg. No. A, E-22952 Alt-2 for use in BG track. | 66 Nos. | 1,000/- | 20.00 +2.00 S.T | 2 | 9.7.87 |
| 8. | W.Con 503/Rail Clips/153/ST Elastic Rail clips to Drg No. RDSO/T/1892 Alt 4 and to Draft IRS specification elastic railclips. (Item 8(eight) only) | 24,700 Nos | 3,500 | 30.00 +1.00 ST | 2 | 9.7.87 |

గమనిక : (1) టెండరు ఫారం ఖరీదు క్రింద సొమ్మును చీఫ్ క్యాషియర్, ద.మ. రైల్వే సికింద్రాబాద్ వారికి నగదు చెల్లించి పొందిన నగదు రసీదునుగాని, లేదా ఫైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్, దక్షిణమధ్యరైల్వే సికింద్రాబాద్‌వారిపేర్న తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టులుగాని చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్‌వారికి పంపకొనే అభ్యర్థనకు జతపర్చి పంపి యీ క్రింది సంతకందారుని కార్యాలయంనుండి 8-6-87 నుండి ఏ పని రోజుననయినా ఉ.10-30 గం. నుండి మ.3గం.ల మధ్య టెండరు ఫారములు పొందవచ్చును.

మనియార్డర్లు లేదా పోస్టల్ ఆర్డర్‌లు లేదా చెక్కులు అంగీకరించబడవు. టెండరు ఫారముల ఖరీదు వాపసు చేయబడదు.

2) టెండరు డాక్యుమెంట్లు స్వయంగా పొందగోరే పక్షంలో పైన చెప్పిన టెండరు ఫారముం ఖరీదు నుండి రూ. 10/-లకు టెండరుదారులు మినహాయించుకొనవచ్చును.

3) టెండర్లు గడువు తేది నాడు మ. 2 గం.ల వరకు అందుకోబడి, అదేరోజు మ. 2-30 గంటలకు తెరువబడును. ఆలస్యమైన/ఆలస్యమైన/పోస్టు టెండర్ ఆపర్లు పరిశీలింపబడవు.

4) టెండర్లు నిర్ణీత ఫారములందే వుండాలి, లేనిపక్షంలో తిరస్కరింపబడును.

5) టెండరు సీలు కవరునందుంచి కవరుపైన టెండరు నందు. సామగ్రివివరణ, మరియు గడువు తేదీని స్పష్టంగా తప్పని సరిగా వ్రాయవలెను.

6) డ్రాయింగులను డైరెక్టర్ జనరల్/ఆర్‌డిఎస్‌ఓ, మనాకనగర్, లక్నో-226011 నుండి నేరుగా సొమ్ము చెల్లించి పొందవచ్చును.

7) టెండరు ఫారముం ఖరీ స్వయంగా పొందేపక్షంలో గడువు తేది(చేరి) నాటికి3 రోజుల ముందుగాను పోస్టు ద్వారా పొందగోరే పక్షంలో గడువు తేది (చేరి) అయిదు రోజుల్ల ముందుగాను దుగించవలెను.

8) తపాలా ఆలస్యానికి రైల్వే బాధ్యత వహించదు.

9) పైన 4వ కాలంలో చూపిన దరావస్తు సొమ్మును గడువు తేదీలకు 2 గంటలకు ముందుగానే నగదుగా చీఫ్ క్యాషియర్, ద.మ. రైల్వే. సికింద్రాబాద్-500025 వారికి చెల్లించి అపై పొందిన నగదు రసీదును టెండర్‌లోపాటు దాఖలు పర్చవలెను. లేదా ఎఫ్.ఏ. & సి.ఏ.ఓ., దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారి పేర్న ఏదేని జాతీయ బ్యాంకు నుండి పొందిన డిమాండ్ డ్రాఫ్టును టెండరులోపాటు దాఖలు పర్చవలెను. చెక్కులు అంగీకరించబడవు.

10) ఏ కారణం తెలియజేయనవసరంలేకుండా టెండరు/టెండర్లను రద్దుపర్చు అధికారం రైల్వేకుకలదు

చీఫ్ ఇంజనీర్ [కన్‌స్ట్రక్షన్]
దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్

No. PUB/118/87-88


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 236992 Editorial : 235867


## రాష్ట్రంలో శనివారం 'ఇద్'

హైదరాబాద్, మే 29 :
ఆంధ్రప్రదేశ్‌లో 'ఇద్-ఉల్-ఫితర్' ఈ నెల 30వ తేదీ శనివారం నాడు జరుపుకుంటారు.

హైదరాబాద్‌లో గాని, రాష్ట్రంలో మరే ప్రాంతంలో గాని చంద్రదర్శనం కానందు వల్ల ఈ నిర్ణయం చేసినట్టు ఉయాత ఇ-హిలాల్ కమిటీ కార్యదర్శి శ్రీ సయ్యద్ ఉస్మాన్ హుస్సేని చెప్పారు.

'ఇద్' సందర్భంగా నగరంలోని వ్యాపార కూడళ్ళలో రద్దీ చాలా ఎక్కువగా వుంది. గురువారంపొద్దుపోయే వరకు కొనుగోళ్ళు జరుగుతూనే వున్నాయి.

## 90 స్థానాలకు 1336 మంది పోటీ

చండీగర్, మే 29 :
హర్యానాలో 90 శాసనసభ స్థానాలకు 1336 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 3492 మంది నామినేషన్ పత్రాలు దాఖలుచేయగా వారిలో 2051 మంది ఉపసంహరించుకున్నారు. 105 మంది నామినేషన్ పత్రాలు తిరస్కరింపబడ్డాయి.

జూన్ 17న శాసనసభకు, భివాని రోహక్ లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. భివాని స్థానానికి 17 మంది రోహ్టక్ స్థానానికి 14 మంది పోటీ చేస్తున్నారు.

భివాని లోక్‌సభ స్థానానికి ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ కుమార్తె డాక్టర్ సుమిత్రాదేవి ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నది. భివాని విటి శాసనసభ స్థానానికి కూడా ఆమె కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కాని ఆమెకు పార్టీ టికెట్టు లభించలేదు.

## హర్యానా ఆర్థికమంత్రి రాజీనామా

న్యూఢిల్లీ, మే 29 :
హర్యానా ఆర్థికమంత్రి శ్రీ కరన్ సింగ్ దలాల్ రాజీనామా చేశారని, రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. ఎం. హెచ్. బర్నీ ఆధ్రున రాజీనామాను ఆమోదించారని ఇక్కడ రాష్ట్రప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు తెల్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ ఆర్థికశాఖను నిర్వహిస్తారని ఆయన చెప్పారు.

# అస్సాంలో 'చమురు' వదుల్చుకుంటున్న అధికార్లు

గౌహతి, మే 29 :
అస్సాంలోని ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ ఇండియా లిమిటెడ్‌లోని కనీసం 50మంది అధికారులు రాజీనామా చేశారు. ఇంచుమించు 200 మంది అధికారులు అస్సాం వెలుపలకు తమను బదిలీ చేయాలని కోరుతున్నారు.

ఈ సంస్థలో అస్సామేతరులు ఉన్నికైపై అఖిల అస్సాం విద్యార్థి సంఘం (ఆసు) మళ్లీ ప్రారంభించిన ఆందోళనవల్ల యీ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని యీ సంస్థ అధికారుల స్థాయిలో అధికారులు, ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు దాదాపు 25 శాతంమంది రాజీనామా చేయటమో, బదిలీ కోరటమో జరిగింది.

ఈ సంస్థ అధ్యక్షుడు మేజర్ జనరల్ ఎస్.సి.ఎస్. జతర్‌ను తొలగించాలని స్థానిక అధికారులు, రాష్ట్రప్రభుత్వం మద్దతుతో 'ఆసు' సాగిస్తున్న ఉద్యమంవల్లయీసంస్థకార్యకలాపాలకు విఘాతం కలిగింది. మార్చి నెలాఖరు వరకూ దాదాపు రు. 13 కోట్లు విలువైన 70వేల టన్నుల ముడి చమురు ఉత్పత్తికి ఆటంకం కలిగింది.

"భూమిపుత్ర" నినాదానికి, సిద్ధాంతానికి పొడిగింపుగా సాగుతున్న యీ ఉద్యమం వల్ల శాంతి భద్రతల పరిస్థితి దెబ్బతిన్నది. అంతేకాక దులియాజన్ ఆయిల్‌టౌనులో నివసిస్తున్న అస్సామేతర అధికారులు, వారి కుటుంబాలకు దైనందిన జీవితం కూడా దుర్భరమైపోయింది. "వారు నిత్య జీవన కార్యకలాపాల కోసం బయటకు కూడా వెళ్ల లేకపోతున్నారు" అని, కేంద్రప్రభుత్వానికి అందిన నివేదికలు తెలుపుతున్నాయి.

అస్సామేతరులను బహిష్కరించాలన్న అస్సాం ఉద్యమం తీవ్రంగా సాగిన 1980లో 'ఆయిల్' ఉద్యోగుల "బహిష్కరణ" ప్రారంభమైంది. 1979, 80లలో సంస్థలోని 450 మందిలో 150 మంది వెళ్ళిపోయారు. 1981-82లో యీ ధోరణి కొంత తగ్గింది. తరువాత 1985-86వరకూ ఏడాదికి సగటున 30 మంది వంతున సంస్థను వదిలిపోతున్నారు లేదా యితర ప్రాంతాలకు బదిలీ కోరుతున్నారు.

గత సంవత్సరం సంస్థ అధ్యక్షుడు జనరల్ జతర్‌ను తొలగించి అస్సామీ వ్యక్తిని నియమించాలని ఉద్యమం ప్రారంభం కావటంతో పరిస్థితి మరింత విషమించింది. అస్సాం ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలంటే శ్రీజతర్ స్థానంలో అస్సామీ వ్యక్తిని నియమించటమే ఏకైక మార్గమని ఆసు, రాష్ట్ర ప్రభుత్వం అంటున్నాయి.

ఇంతకీ శ్రీ జతర్ చేసిన పాపం ఏమిటయ్యా? అంటే అస్సాం ఆందోళన సందర్భంగా చమురు సరఫరానిలిపివేతకు అనుమతించక పోవటం, సంస్థలో పారిశ్రామికప్రశాంతినికాపాడటం. ఇవీ ఆయన చేసిన పాపాలు!

ఇదిలావుండగా సంస్థలోని అన్ని ఉద్యోగ శ్రేణులలో స్థానికులకే ఆత్యధిక ప్రాధాన్యం వుంది. సంస్థలోని నలుగురు కార్యకలాపాల డైరెక్టర్లలో యిద్దరు అస్సామీయులే. అలాగే అధికారులలో సగం మందికి పైగా వీరే. ఏ కేంద్ర ప్రభుత్వ సంస్థలోనూ లేనంతగా మొత్తం ఉద్యోగులలో 82 శాతం స్థానికులే దీనిలో వున్నారు. వీరి సంఖ్య 7500.

పైగా ఉద్యోగ నియామక విధానం కూడా స్థానికులకే ఎక్కువ అనుకూలంగా వుందని నివ్వంది. పాలనా విభాగాల డైరెక్టర్ శ్రీ ఘటియా వివరించాడు.

సంస్థ ఉద్యోగ నియామక విధానం ప్రకారం సంస్థ తన కార్యకలాపాల కోసం స్వాధీనం చేసుకున్న భూములు కలవారికి 40 శాతం, ఆ భూముల పరిసరాలలో నివసించేవారికి 35శాతం, సంస్థ ఉద్యోగుల సంతానానికి 25 శాతం ఉద్యోగాలు కేటాయించారు.

గత రెండు సంవత్సరాలలో విదేశాలలో శిక్షణ నిమిత్తం పంపిన 93 మంది అధికారులలో 57శాతం మంది అస్సామీయులే.

గత ఏడాదిగా సంస్థ మేనేజర్లలో ఆత్మవిశ్వాసం పడలిందని సంస్థ ప్రతినిధి ఒకడు అన్నారు. ఇది కాక స్థానిక, స్థానికేతర ఉద్యోగుల మధ్య భేదభావం వల్ల సంస్థ కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశాడు.

"ఒక పని పూర్తి చేయాలన్న తొందర, ఉత్సాహం లేవు. నిర్ణీత కాలంలో పూర్తి చేయాలన్న ఆసక్తి లేదు. లక్ష్యాన్ని సాధించాలనే తపన లేదు. అధికారుల ఆత్మగౌరవం, ప్రతిష్ట దెబ్బతింటుండటంలో వారిలో నిస్సహాయధోరణి కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది" అని ఆయన వివరించాడు.

ఒక ప్రభుత్వ రంగ సంస్థ అంతరంగిక వ్యవహారాలలో ఒక రాజకీయ సంస్థ లేక పార్టీ జోక్యం ఎంతవరకూ సమర్థనీయం అనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని, రాజకీయ సంస్థల జోక్యాన్ని అనుమతించాలావద్దా అనేది నిర్ణయించుకోవాలని ఆయన అన్నాడు.

## స్వతంత్ర అభ్యర్థినిగా బన్సీలాల్ కుమార్తె

హిసార్, మే 29 :
హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ కుమార్తె శ్రీమతి సుమిత్రా గొదారా భివాని లోక్‌సభ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారు. ఆమె తొలుత కాంగ్రెసు(ఐ) అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేసినా పార్టీ టిక్కెట్ మాత్రం శ్రీ దయానంద్‌కు లభించింది. తన నామినేషన్‌ను ఉపసంహరించుకోమని పార్టీ అధిష్ఠాన వర్గం ఆదేశించినప్పటికీ తన సహనటుడు ఒత్తిడి వల్ల స్వతంత్ర అభ్యర్థినిగా పోటీ చేయటానికి నిర్ణయించుకున్నట్లు ఆమె విలేఖరులకు తెలిపారు.

## ఉపరాష్ట్రపతి స్విట్జర్లాండ్ పర్యటన

న్యూఢిల్లీ, మే 29 :
ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ స్విట్జర్లాండ్‌లో అధికారిక పర్యటనకు గురువారం జెనీవా బయల్దేరి వెళ్ళారు.


## డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్

హనుమకొండ వద్ద MAX-I భవనమును (సర్వీసులతో సహా) నిర్మించుటకు గాను పి అండ్ టి డిపార్టుమెంటు, సి.పిడబ్ల్యుడి మరియు రాష్ట్ర పి.డబ్ల్యుడి, ఎం.ఇ.ఎస్. మరియు రైల్వేల యొక్క తగిన జాబితాలో గల అర్హులయిన మరియు ఆమోదిత కాంట్రాక్టర్లనుండి సీలు చేయబడ్డ టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టెలికామ్ సివిల్ డివిజన్ నం II హైదరాబాదు వారిచే 12.6.87 నాడు మ. 3 గం.ల వరకు కోరబడుచున్నవి.

పనిపేరు : హనుమకొండ వద్ద MAX-1 భవనమును నిర్మించుట. (సర్వీసులతో చేరి)

అంచనా విలువ రూ. 15,83719/- అనుమతించిన కాలం : 14 నెలలు (పదునాలుగు నెలలు) దరావతు సొమ్ము రూ. 20,000/- (ఇరువది వేల రూపాయలు మాత్రం)

టెండర్లు అదే రోజు (12-6-87) నాడు మ. 2-30 గం.లకు తెరువబడును. ఏ కారణం వల్ల నయినా ఆ రోజున యీ కార్యాలయం మూసి వున్న పక్షంలో టెండర్లు మరుసటి రోజున తెరువబడును. దరావస్తు సొమ్మును అకౌంట్సు ఆఫీసర్, టెలికామ్ సివిల్ డివిజన్ నం II, హైదరాబాదు వారి పేర్న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ యివ్వబడిన ఒక షెడ్యూల్డు బ్యాంకు నుండి పొందిన డిమాండ్ డ్రాఫ్టు లేదా డిపాజిట్ ఎట్ కాల్ రూపంలో విడిగా సీలు చేసిన కవరు నందు దాఖలు పర్చవలెను.

సీలు చేసిన కవరు మీద పనిపేరు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి చిరునామా వ్రాయవలెను.

నిబంధనలు మరియు టెండరు ఫారములు రూ. 150 + అదనంగా అమ్మకం పన్ను చెల్లించి (తిరిగి యివ్వబడదు) యిటివలి ఇన్‌కం టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటును దాఖలు పర్చి 10-6-87 నాటి వరకు ఏ పని రోజునైనా సా. 4 గం.ల వరకు యీ కార్యాలయం నుండి పొందవచ్చును.

తగిన తరగతిలోని నాన్- పిఅండ్‌టి కాంట్రాక్టర్లు తాము పిఅండ్‌టి లేదా పి.డబ్ల్యుడి. లేదా రైల్వేలు. లేదా రాష్ట్ర పిడబ్ల్యుడి. లేదా ఎం ఇ ఎస్ నందు ఒక్కొక్కటి రూ 8 లక్షలకు తక్కువగాని యిటువంటి స్థాయి మరియు స్వభావంగల కనీసం రెండు పనులను సంతృప్తికరంగా పూర్తి చేసినట్లు తగిన అధికారులనుండి నిదర్శనం దాఖలు పర్చినప్పుడు మాత్రమే టెండరు ఫారములు జారీ చేయబడును.

పైన చెప్పిన విధంగా దరావస్తు సొమ్మును చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు తిరస్కరించబడును.

davp711 (165) 87





# శ్రీకాకుళం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రచారం

శ్రీకాకుళం జిల్లాను వెనుకబడినదిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించి, జిల్లాలో నెలకొల్పే నూతన పరిశ్రమలకు ఆకర్షణీయమైన ప్రత్యేక ప్రోత్సాహకాలు, మినహాయింపులు ప్రకటించాయి. జిల్లాలో కొబ్బరిపీచు, ఉప్పు, ఆహారం, ఇతర వ్యవసాయాధార పరిశ్రమలు అభివృద్ధి పరచేందుకు అవకాశాలు పుష్కలంగా వున్నాయి. పరిశ్రమలు నెలకొల్పగోరే ఔత్సాహికులకు సహాయ పడేందుకుగాను, జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహక ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఈ ప్రచార కార్యక్రమం దిగువ విధంగా వుంటుంది.

| క్రమ సంఖ్య | ప్రచారకేంద్రం | తేది | స్థలం |
|---|---|---|---|
| 1. | నరసన్నపేట | 3-6-87<br>4-6-87 | మండల ప్రజా పరిషత్తు<br>కార్యాలయం, నరసన్నపేట |
| 2. | శ్రీకాకుళం | 5-6-87<br>6-6-87 | జిల్లా పరిశ్రమల<br>కేంద్రం, శ్రీకాకుళం |
| 3. | పలాస | 3-6-87<br>4-6-87 | మండల ప్రజా పరిషత్తు<br>కార్యాలయం, పలాస |
| 4. | టెక్కలి | 5-6-87<br>6-6-87 | మండల ప్రజా పరిషత్తు<br>కార్యాలయం, టెక్కలి. |
| 5. | రాజాం | 5-6-87<br>6-6-87 | మండల ప్రజా పరిషత్తు<br>కార్యాలయం, రాజాం |
| 6. | పాలకొండ | 5-6-87<br>6-6-87 | మండల ప్రజా పరిషత్తు<br>కార్యాలయం, పాలకొండ |

ఈ ప్రచార కార్యక్రమంలో ఎ.పి.ఐ.డి.సి, ఎ.పి.యస్.యఫ్.సి, ఎ.పి.ఐ.సి.సి, ఎ.పి.యస్.యస్.ఐ.డి.సి, ఎ.పి.ఐ.టి.సి.ఓ, ఎ.పి.ఎస్.ఇ.బి, ఎస్.ఐ.ఎస్.ఐ, మరియు పరిశ్రమల శాఖల సీనియర్ అధికారులు పాల్గొంటారు. ఈ ప్రచార కార్యక్రమంలో-

- ఔత్సాహికులకు పరిశ్రమల ఏర్పాటుపై సలహాలు ఇస్తారు
- వివిధ సంస్థల ద్వారా లభ్యమయ్యే సదుపాయాలను గూర్చి సమాచారం అందజేస్తారు.
- ఋణాల మంజూరు కోసం దరఖాస్తులు పరిశీలించడంలో సహకరిస్తారు.
- పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పడానికి అనుమతి పొందేందుకు సహకరిస్తారు.

ఇతర వివరాలకు దిగువ చిరునామాతో సంప్రదించండి

పరిశ్రమల శాఖ కమీషనర్
చిరాగ్ అలి లేన్, హైదరాబాద్-500 001
ఫోన్: 232136

లేదా

జనరల్ మేనేజర్
జిల్లా పరిశ్రమల కేంద్రం
శ్రీకాకుళం ఫోన్: 403/613



తెలుగు సమాచారం
Telugu Samacharam

# ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్


## అపసరణ వాదులకు సహాయం

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ శ్రీలంక తమిళ అపసరణవాదులకి ఆహార-వస్త్ర-వైద్య సహాయం పేరుపెట్టి రు. 4 కోట్లు అందచెయ్యగలమని ప్రకటించారు. మరొకదేశం అంతరంగిక వ్యవహారాలలో కలుగచేసుకోవటం తగదని అనేవారికి ఆయన ఈ చర్య చాలా వివాదాస్పదంగా ఉంటోంది. అంతేకాదు, శ్రీ రామచంద్రన్‌కి బద్ధ వ్యతిరేకి అయిన శ్రీ కరుణానిధి కూడా శ్రీలంక విప్లవవాదులకి నేరుగా సహాయం అందచెయ్యటం అనుచితం అన్నారు. అసలు శ్రీ రామచంద్రన్ ఇందులోకి దిగటానికి కారణం ద్రా.ము.క. నాయకుడి ఎత్తిపొడుపులేనుకుంటే శ్రీ కరుణానిధి వ్యాఖ్య కొంతయినా ఆశ్చర్యం కలిగించేట్లు ఉండదు. అందుచేతనే కాబోలు, శ్రీ రామచంద్రన్ వెంటనే శ్రీ కరుణానిధికి శ్రీలంక వేర్పాటువాదుల పట్ల సానుభూతిలేదని వ్యాఖ్యానించారు. ఆయన ఈ వ్యాఖ్యకి శ్రీ కరుణానిధి వెంటనే సమాధానం చెప్పకపోలేదు - నిజంగా శ్రీలంకలో అపసరణం కావాలని తమిళనాడు, కేంద్రప్రభుత్వాలు కోరినట్లు తమకి తెలిపినట్లయితే వారం రోజులలో తాము ఒక కోటి రూపాయలు పోగుచేసి ఇవ్వగలమని ఆయన అన్నారు. తమిళనాడు రాజకీయాల ప్రభావం శ్రీలంకలో అంతర్యుద్ధం అనతగిన దానిపై కనపడుతోందని ఈ సందర్భంలో ఎవరయినా అన్నా వింతలేదు.

1971 లో పాకిస్తాన్ ముక్కలు కావటానికి భారతదేశం తోడ్పడినమాట నిజం అయితే, పాకిస్తాన్-బంగ్లాదేష్ దేశాలు రెండూ ఒకప్పుడు భారతదేశం అనతగిన దానిలో భాగాలుగా ఉన్నవే. శ్రీలంక సంగతివేరు. ఆ దేశం వ్యవహారాలలో భారతదేశం కలుగచేసుకుంటే పంజాబులో పాకిస్తాన్ లేదా మరొకదేశం కలుగచేసుకున్నట్లు కాదా అన్న ప్రశ్న ఉదయించవచ్చు. ఒక విషాదకరమయిన వాస్తవం ఏమిటంటే భారతదేశానికి తనచుట్టూ ఉండే ఒక్క దేశంతోనూ మంచి సంబంధాలు లేవు. ద్రావిడ కళగమ్ ఒకప్పుడు ద్రావిడనాడు కావాలని అనేది. దానిలో నుంచి ఉద్భవించిన ద్రావిడ మున్నేట్ర కళగమూ అపసరణ వాదాన్నే బలపరిచేది. 1965 లో కీ. శే. లాల్‌బహదూర్ శాస్త్రి హెచ్చరికలని గమనించి ద్రా. ము. క. నాయకులు అపసరణ వాదాన్ని వదులుకున్నారు. ద్రా. ము. క. లో నుంచి పుట్టిన అఖిల భారత అన్నా ద్రావిడ మున్నేట్ర. కళగమ్ వేర్పాటువాదాన్ని వదులుకోవటమే కాకుండా కొత్త ఢిల్లీలో అధికారంలో ఉన్నవారితో చాలా స్నేహంగా ఉంటోంది. భారతదేశంలో సాధించలేని అపసరణాన్ని శ్రీలంకలో సాధించాలని కొందరు ద్రావిడవాదులు అనుకుంటున్నారా?

## పంచాయతీ వ్యవస్థలో మార్పు

ప్రస్తుత పంచాయతీ వ్యవస్థలో మార్పులు తేవాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తోంది. మార్పులపై మూడు ప్రత్యామ్నాయాలు సూచించి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పుడు ఈ విషయాన్ని పరిశీలించడానికి పార్టీ-ఉపసంఘాన్ని నియమించాలని మినీ మహానాడులో తెలుగుదేశం పార్టీ బుధవారం తీర్మానించింది. ప్రస్తుత వ్యవస్థపట్ల పార్టీలో అత్యధికులు విముఖత వ్యక్తం చేసినట్లు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చంద్రబాబునాయుడు చెప్పారు. గ్రామాలలో శివారులను కలిపి మూడువేల నుంచి ఐదువేల జనాభా ఉండేవిధంగా ప్రాథమిక పరిపాలనాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని మరో ప్రతిపాదన. ఆర్థిక స్వావలంబనలేని గ్రామాలను పొరుగు గ్రామాలలో విలీనం చెయ్యడం మూడవ సూచన. పాలనా కేంద్రాలలో సర్పంచ్‌లు ఉండరు. జనాభాను బట్టి కౌన్సిలర్లను ఎన్నుకుంటారు. వారు గ్రామాల తరఫున మండల పరిషత్తుకు ప్రతినిధులుగా వ్యవహరిస్తారు. ఈ వ్యవస్థలో సర్పంచ్ ఉండడు. తక్కిన రెండు సందర్భాలలోనూ సర్పంచ్ ఉంటాడు.

వ్యవస్థలో మార్పు ఎప్పుడూ మెరుగుగా ఉండాలేకాని, పరిస్థితిని క్షీణింప చెయ్యకూడదు. గ్రామాధికారులను రద్దు చెయ్యటంవల్ల గ్రామాలలో ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉంది. ఇక రేపు సర్పంచ్‌కూడా లేకపోతే చెప్పుకోవలసింది ఏమి ఉంటుంది? ఇక గ్రామంలో బాధ్యతగల వ్యక్తి ఎవరూ ఉండరు. గ్రామపాలన అధికారులపైనే ఆధారపడి నడుస్తుంది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మండలాధ్యక్షుని ఆదేశాలకు లోబడి వ్యవహరిస్తాడు. ప్రజాప్రతినిధులు నామమాత్రులు కావలసిందేనా? పెద్దగ్రామాలకు ఇద్దరు, ముగ్గురు కౌన్సిలర్లు ఉండడం, చిన్న గ్రామాలకు ఎవరూ లేకపోవడం జరుగుతుంది. ఇందువల్ల అభివృద్ధి కుంటుపడుతుందనడంలో సందేహంలేదు. అధికారాన్ని వికేంద్రీకరించి పంచాయతీల అధికారాలు, వనరులు పెంచి బాపూజీ కలలుగన్న గ్రామీణాభ్యుదయాన్ని సాధించడమే ఈ పునర్‌వ్యవస్థీకరణ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. నిజంగా ఈ లక్ష్యాన్ని సాధించాలంటే గ్రామాలలో సర్పంచులను తొలగించకుండా వారికి మరిన్ని అధికారాలు ఇవ్వాలి. ఆర్థికంగా బలపడటానికి ప్రభుత్వం బలహీన పంచాయతీలను కొంతవరకు ఆదుకోవాలి. అంతేకాని వ్యవస్థని తలక్రిందులు చేయడం సమంజసం కాదు.

## సాంప్రదాయాన్ని గౌరవించకపోతే...

ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌కి ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉంటున్న శ్రీ విద్యాచరణ్ శుక్లా రోజురోజుకీ వివాదాలని పెంచుకుంటూపోతున్నారు.

క్రీడల నిర్వహణలో, క్రీడాకారుల ఎంపికలో, నిధుల వినియోగంలో, పదవుల నియామకంలో రకరకాల అవకతవకలకి శ్రీ శుక్లా పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వినవస్తూనే ఉన్నాయి.

రాటుదేలిన రాజకీయనాయకుడిగా రవ్వలెక్కిన శ్రీ శుక్లాకి ఈ విషయాలన్నీ ఓ లెక్కలోకి రావని అనుకునే వారి సంఖ్యకూడా గణనీయంగానే ఉన్నట్లు పరిశీలకులు చెబుతున్నారు.

గతంలో కేంద్ర మంత్రిత్వంలో ఉన్నప్పుడు కూడా శ్రీ శుక్లా వివాదాస్పదంగానే ఉండేవాడు. ఎమర్జెన్సీ సమయంలో ఈయన పచ్చి నియంతగా వ్యవహరించారన్న ఘాటు విమర్శలు కూడా పత్రికల్లో చోటుచేసుకొన్నాయి.

ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌కి సెక్రటరీ జనరల్ అవసరం. ఈ పదవికి సంప్రదాయ బద్ధంగా ఎన్నికలుజరగడం మామూలు. అయితే ఆ పద్ధతికి స్వస్తిచెప్పి ఆ అభ్యర్థిని

నియమించే అధికారం తమకివ్వాలని శ్రీ శుక్లా పట్టుబట్టడం లేనిపోని యిబ్బందులకు గురిచేస్తోంది. బంధుప్రీతి కారణంగానే శ్రీ శుక్లా ఇలా ప్రవర్తిస్తున్నారన్న మాటలు నమ్మశక్యంగానే ఉన్నాయి.

శ్రీ శుక్లా మాటలు, చేతలు ప్రజాస్వామ్యాన్ని గౌరవించి అదర్శప్రాయంగా ఉండని పక్షంలో ఆయనని తొలగించవలసి వుంటది. అలా చేయకుండా అతడిని అలాగే కొనసాగిస్తే నైతిక విలువలకి దూరంకావడం తథ్యం...

"రుచి" మరిగిన మనుషులకోసం నిండు జీవాలతో వ్యాపారం! (ఫొటో: ఎం. ఏ. మోహనరావు)

## అధిసర్గ - 1

## ఉత్తరకాండ

యామిజాల పద్మనాభస్వామి

తత్ర వానర యూథాని
సుబహూని వసంతి చ
బహురత్న సమాకీర్ణా
వానరైః కామరూపిభిః 48

పుణ్యా పుణ్యవతీ దుర్గా
చాయర్వర్ష్య పురస్కృతా
విశ్వకర్మకృతా దివ్యా
మన్నియోగాచ్చ శోభనా 49

పరిస్థులూ కామరూపులూ అయిన వానరులు లెక్కకు మిక్కిలిగా నివసిస్తూన్న పురమది. వివిధములైన రత్నాలతో నాలుగు వర్ణాల రత్నాంతో నిండి ఉన్నది. నా శాసనానుసారంగా శోభన దేవతగా విశ్వకర్మ నిర్మించిన పుణ్యపురి కిష్కింధ.

[వివరణ]

## దినఫలం

### గంటల పంచాంగం

శ్రీ ప్రభవనామ సం. జ్యేష్ఠమాస శు. తదియ శనివారం.
1987 వ సం. మే 30 : శనివారం శు. : తదియ రా. 2.25 అర్ధ్రా: రా. 11-50 వర్జ్యం: ఉ. 6-33 మొదలు 8-20 వరకు.
1987 వ సం. మే 31 : ఆదివారం, శు. చవితి రా. 4-49, పునర్వసు రా. 2-52. వర్జ్యం: సా. 1-24 మొదలు 3-12 వరకు.

30-5-1987 శనివారం
శక సం. 1909- జ్యేష్ఠం-9

**మేషం:** నాలుగు విధాల మేలు జరుగుతుంది. ఇంట శుభం జరగనున్నది. అదాయమున్నది. ఆరోగ్యమందు అభివృద్ధి. దీర్ఘప్యాదులు నివారింపబడగలవని ఆశ

**వృషభం:** ఆరోగ్యరీత్యా అభివృద్ధి. నూతన వ్యక్తులతో పరిచయం ఆదాయమందు వృద్ధి, వృత్తి రీత్యా అనుకూలం. కోర్టు వ్యవహారానుకూలం వస్తువులు కొనగలరు.

**మిధునం:** ఆరోగ్యమందు వృద్ధి కనిపిస్తుంది. వస్తు సేకరణ అనుకూలం రాజకీయంగా మేలు. అధికారమందు వృద్ధి. నూతనోత్సాహం.

**కర్కాటకం:** వృత్తి యందు మేలు. ఇంట శుభం జరుగవచ్చు. అయినవారి వలన ఏదో మేలు చేకూరుతుంది. "కృషితో నాస్తి దుర్భిక్షమ్" అని గ్రహిస్తాడు.

**సింహం:** ప్రయోజనం లేని పనులు చేయవలసి రావచ్చు. అనుకొన్న పనులు సానుకూలమయ్యే దినం ఆరోగ్యరీత్యా మేలు చేకూరుటనిశ్చయం

**కన్య:** దినమంతా హడావుడిగా సాగిపోతుంది. వస్తు విక్రయమందు మీ దాక్షిణ్యం ప్రదర్శితమవుతుంది. అన్నింటా అనుకూలమే.

**తుల:** వ్యాపారం చేయాలనే మీ ప్రయత్నం సానుకూలం. వ్యవహారరీత్యా ఏదో మేలు కనిపిస్తుంది. నూతన విధాన వ్యాపారం జరుగుటకవకాశం.

**వృశ్చికం:** అధికారమందు ఏదో వృద్ధి. అదాయమందు అభివృద్ధి. క్రొత్త వారితో పరిచయం, కృషియందు నాణెంపు, కళారంగాన పెంపు గల దినం.

**ధనుస్సు:** అభిమానుల ఆదరణ ఆరోగ్యమందు వృద్ధి, నూత్నోత్సాహం. ప్రతిభ రాణించే అవకాశం. రాజకీయాలందు చెప్పదగ్గ మెరుగు కనిపిస్తుంది.

**మకరం:** విద్యా విషయంగా పెంపు ప్రసిద్ధులతో సంతనాలు, అధికారమందు వృద్ధి, అనవసర వ్యవహారాలలో జోక్యం, అనర్థదాయకమని గ్రహిస్తాడు.

**కుంభం:** ఉపదేశ వాక్యాలు చెప్పేవారున్నారు. అనవసరంగా పరిచితులతో గొడవ ఏర్పడటం, వ్యాపారమందు సత్ఫలితం, ఆరోగ్య లోపం చెప్పదగిన అంశాలు.

**మీనం:** నూతన వ్యక్తులతో పరిచయం, అభిమానుల ఆదరణ, ధనధనం వలన మేలు చేకూరటం, కళారంగానవకాశాలు, నాట్య నాటక సంగీతములందు తళుక్కని అవకాశాలు లభ్యమవుతాయి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి




## పిల్లలకి సెక్స్‌బోధన ప్రమాదం

ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు నానాటికీ పెరుగుతూ ఉన్నాయి. అయితే కొన్ని సంపన్న దేశాలలో పోల్చినప్పుడు మనదేశంలో వీటిసంఖ్య కొంత తక్కువగానే ఉంది. 1978లో జరిపిన సర్వేలో ప్రకారం ఒక్క అమెరికా సంయుక్త రాష్ట్రాలలోనే ప్రతి లక్షమందికి 30.8మంది మానభంగాలకుగురికాగా భారతదేశంలో ఇటువంటి వారిసంఖ్య 0.7 మాత్రమే ఉంది. అయినప్పటికీ దేశం మొత్తం మీద 1985-86లో అరువన్నర వేలకు పైగా ఇటువంటి కేసులు నమోదయినట్లు అధికార అంచనాలు తెలుపుతున్నాయి. మానభంగాలకు గురవుతున్న వారిలో ఎక్కువమంది 12-16 మధ్య వయస్కులేనని మానభంగాంపై నిర్వహించిన సర్వేలో వెల్లడయింది. బాధితుల్లో 27శాతంమంది ప్రాథమిక విద్యాభ్యాసంలోనే ఇటువంటి ఇబ్బందులకు గురవుతున్నట్లుగా గూడా సర్వేలో వెల్లడయింది.

ఈ కారణాలదృష్ట్యా మానభంగాల సంఖ్యను తగ్గించటానికి విద్యాప్రణాళికలో సెక్స్‌ను బోధించటం ఎంతవరకు ఉపకరిస్తుందనే దానిపై తజ్ఞులభిప్రాయాలు జరుగుతున్నాయి. అయితే పాఠశాలల్లో సెక్స్ విద్యాబోధనకు గట్టి వ్యతిరేకత ఉన్నట్లుగా ఇటీవల సెన్సాంజీకి సమర్పించిన ప్రపంచ మహిళల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రుల్లోఉన్న అపోహలు, అవివేక, అజ్ఞానమే ఈ పరిస్థితి ఉత్పన్నమవటానికి ప్రధానకారణమని ఆ ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే పెరుగుతున్న అత్యాచారాలను నిరోధించటానికి సెక్స్ విద్యాబోధన తప్పనిసరి అనే అభిప్రాయంలోనే వారు ఉన్నారు. పెద్దలకు పిన్నలకు సెక్స్ జీవితాన్నిగురించి శరీర కర్తవ్యాలను గురించి విజ్ఞానం కలిగించి తద్వారా వారు తమనిగురించి, ఇతరులను గురించి జాగ్రత్త తీసుకొనే శక్తిని కలిగించటమే సెక్స్ విద్యాలక్ష్యమని వారు పేర్కొన్నారు. దాదాపు 30 దేశాలనుంచి హాజరయిన ప్రతినిధులందరూ సెక్స్ విద్యాబోధనావశ్యకతను దాటిక్కి వక్కాణించినప్పటికీ మన దేశంలో అది ఎంతవరకు సాధ్యమనేది అనుమానాస్పదమయిన విషయమే.

అనాదినుంచి సనాతనమయి సంప్రదాయాలకు నిలయమయినదేశం మనది. అడపిల్లల్ని పాఠశాలలకు పంపటంపై గూడా అనేక ఆంక్షలు ఒకప్పుడున్న మనదేశంలో సెక్స్ విద్యాబోధనఅంత సులభంగా జరిగే అవకాశం లేదు. ఒకవేళ కొద్దోగొప్పో ప్రవేశపెట్టినప్పటికీ ఏ స్థాయిలో ప్రవేశపెట్టాలన్నది గూడా ఒక ప్రధాన సమస్యగా ఉంటుంది. శరీర నిర్మాణం గురించిగాని ఆడమగల మధ్య తారతమ్యం గురించిగాని పెద్దగా తెలియనిప్రాథమికపాఠశాలందిల్లలకు ఈ రకమయిన బోధనలు చేయటంవల్ల ఎంతమాత్రమూ ప్రయోజనముండదు సరికదా వాళ్ళని మరింత తప్పుద్రోవను పట్టించినట్లు గూడా కాగలదు.

అందువల్ల సెకండరీ స్థాయినుంచి మాత్రమే దీనిని కొద్దిగా ప్రవేశపెట్టవలసిన అవసరముంది. అదీ గూడా ఒక ప్రత్యేకపరుచబడిన బోధన విషయముగా సెక్స్ బోధనను ప్రవేశపెట్టటంవల్ల ఎక్కువ నష్టాలే ఉంటాయి. అందువల్ల విజ్ఞాన శాస్త్ర విషయాలతో బోధించి మాత్రమే ఈ విషయాన్ని బోధించవలసి ఉంటుంది.

ఇకపోతే మానభంగాల సంఖ్యను తగ్గించటానికి ఈ సెక్సువిద్యా బోధన ఏవిధంగానూ ఉపకరించదనేది నిర్వివాదాంశం. ఇటువంటివి తగ్గటానికి సెక్స్ బోధనకంటన్నా విద్యాలయాల్లో నైతిక శిక్షణకు ఎక్కువ ప్రాధాన్యత నీయటమే మంచిది.

పాఠ్యాంశాలద్వారా లైంగిక విద్యాబోధనను చేపట్టడంలో భాగంగా ఇటీవల సెకండరీ స్కూళ్ళలో మారిన పాఠ్యాంశాల్లోని విజ్ఞాన శాస్త్రానికి విధంగా దీనికి సంబంధించిన అంశాలను చొప్పించడం జరిగింది. అయితే ఇది మరీ ఎక్కువగా ఉందనే విమర్శలు వినవస్తున్నాయి. ఏది ఏమయినప్పటికీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు తగ్గాలంటే మనుష్యుల నైతిక ప్రవర్తనలో మార్పు తేవటమే సరయిన పరిష్కారం అనేది గుర్తించాలి.

— శ్రీ సూర్య.

(గత సంచిక తరువాయి)

**16** "నాన్నగారూ. ఒక్క అపనెలలు ఆగండి. ప్రాక్టీసు కాస్త పికప్ అవ్వనివ్వండి. ఆ తర్వాత మీరేం చెయ్యమన్నా చేస్తాను... ఏం విన్నీ. ఏమంటావు అత్తయ్యా?"

"సరేకానీ. ఇక ఆ తర్వాత మాత్రం వాయిదాలంటే చిప్పుకోనన్నాయ్. అంతే. తెలిసిందా?" అంది కిష్టమ్మ.

"అలాగే అత్తయ్యా..." అంటూ అక్కడినించి బైటపడ్డాడు వేణు.

నర్సింగ్‌హోంలో, విజిట్స్‌లో బిజీగా తయారైంది జీవితం. రద్దీ ఎక్కువైంది. చుట్టుపక్కల ఊళ్ళనుంచి బళ్ళుకట్టుకుని మరీ వస్తున్నాడు. ఎంతో ఓపిగ్గా చూసి, ఏమాత్రమూ విసుగుచెందనుండా ఎల్లప్పుడూ నవ్వు మొహంతోనే మాట్లాడతాడు. ముఖ్యంగా పీజుదగ్గర అందర్నీ ఆకర్షించాడు. పాత డాక్టరులాగా పీకుక్కుతినడంలేదు. ఇచ్చినప్పుడు న్యాయంగా తీసుకుంటాడు. అదేసంచని ఎగ్గొట్టే కేసులూ వస్తున్నాయి. వాళ్ళనించి చాకచక్యంగా వసూలుచేస్తాడు.

ఎటాచ్డ్ అడపెషెంట్ల దగ్గరే ఇబ్బందిగా ఉంది. గయ్యాళ్ళన రోగమేమిటో చెప్పడు. మగ డాక్టర్లాయె. ఎట్టా? అని గంటలతరబడి నసుగుడు. కొందరైతే చూపించుకోకుండా వచ్చినదారినే వెళ్ళిపోతారు. ఇక పుడుళ్ళసంగతి సరేసరి. గవర్నమెంటాస్పత్రిలో పనిచేసి రిటైరైన ఫ్రెండ్‌మిడ్‌వైఫ్ మాణిక్యమ్మని పనిలోకి తీసుకున్నా ఎమంత తృప్తికరంగా లేదు.

ఓసారి రెండుమైళ్ళ దూరంలోని ఓ పల్లెలోని ఓ తొలికాసుపు అమ్మాయికి కాన్పుచేస్తానన్న నాటు మంత్రసాని తీరా సమయానికి లేకుండా పోయిందట. ఇక ఆ ఊళ్ళో ఎవరూ లేరు. డాక్టర్లనలే లేరు. ఎలాగో ధైర్యంచేసి ఎద్దుబండి మీద కేకలు వేస్తోన్న ఆ పిల్లనెక్కించుకుని బైలుదేరాడు. ఎగుడుదిగుడు రోడ్డు. రాత్రివేళ. నిముషనిముషానికీ ఆ పిల్ల కేకలూ బాధా ఎక్కువైపోతున్నాయి, ఓపికపొలిమేరల్లోకి వచ్చేసరికి ఆ దారిన వైకిలుమీద వెళ్తున్న ఓ ఆసామి కేకలు విని. సంగతి తెలుసుకుని నిమిషాలమీద వెళ్ళి వేణుకి విషయం చెప్పాడు. మాణిక్యమ్మని పిలిపించి అంతా సిద్ధంచేసుకు నేసరికి బండి వాకిట ఆగింది.

ఇంతసేపూ గాబరా పెట్టేసింది బాబూ. ఇప్పుడే కాస్త కన్నుమూసినట్టుంది" అన్నాడు ఆమె భర్త.

పరీక్ష చెయ్యకముందే కెవ్వుమంది మాణిక్యమ్మ. వేణుకి సైగచేసింది. ఆ పిల్ల గర్భస్థ శిశువుతో సహా ఏ క్షణంలోనో [illegible] ప్రమాదం అప్పుడుగానీ తెలియలేదు. ఆత్రంగా చూస్తున్నాడు ఆమె తండ్రీ, భర్త, అత్త. మాణిక్యమ్మ బండి దిగి "అంతేముందమ్మా, అంతా అయిపోయింది. ఈ రావటం కాస్త ముందే రాకూడదూ?" అంది.

వాళ్ళు మొల్లున ఏడవసాగారు. ఏంచెప్పాలో ఏంచెయ్యాలో తోచని వేణు బ్రమపడిపోయాడు. పదహారు నిండని ఆ అమ్మాయి నిద్రపోతున్నట్టుగా ఉంది.

"నొప్పులురాగానే రావల్సింది. ఇప్పుడేం చేస్తాము? తెలిసి తక్కువగా అలక్ష్యంచేసి ఇప్పుడు ఏమనుకుంటే ఏముంది?" రాదేపోయే అమ్మాయక్కలు సంగతివిని అనే మాటలు.

ఏడుస్తూనే బండిని వెనక్కి మళ్ళించాడు. విషాదంగా నిలబడి. బండి కనుమరుగవుతోన్న దారిమైన హృదయంతో వెనుదిరిగాడు వేణు. మాణిక్యమ్మ వెళ్ళిపోయింది.

వాళ్ళు వచ్చిఉన్నా "మగడాక్టరు"చేత కానుపు చేయించుకోరు. అందుకే మాణిక్యమ్మని చేర్చుకున్నాడు తను. బండి కదిరిపోయినప్పుడు ఆమె భర్త "మగడాక్టర్తైనా పర్లేదు, నా లచ్చిమి బతికితే పానుకుంటేనే. బగమంయడిట్టా జేసిండే. పిల్లలు కావాలని నేనేడ్చినానా?" అంటూ ఎలుగెత్తి ఏడవడం అతని చెవుల్లో ప్రతిధ్వనిస్తోంది.

ఇది ఇలా సాగిపోవల్సిందేనా? కేవలం ఒక లేడీడాక్టరు లేకపోవడం మూలాన ఇన్ని ప్రాణాలు బలికావల్సిందేనా? అనుకున్నాడు వాకిట.

ఈమధ్య డానకమ్మకి ఒళ్ళు మరీ అధ్వాన్నమైపోయింది. ఇంట్లో నానా ఇబ్బందిగానూ ఉంది. పడిపోయేదాకా వంట చేస్తూనే ఉంది డానకమ్మ.

"నువ్వు రెస్టుతీసుకో విన్నీ. రెండుమూడురోజులు ఏ పనీ ముట్టుకోకు" అన్నాడు వేణు ఇంజక్షన్ ప్రిపేర్‌చేస్తూ.

"ధర్లేబాడీవే. ఇంజక్షన్ చేసి కదలొద్దంటే జరిగేదెలా? మీ అత్తయ్య పాపం ఏం చెయ్యగలరు? మీ నాన్నగారికి పేళకిండ వండిపెట్టాలా? చంద్రం సరళా ఎలాగూ వెళ్ళిపోయారు. విమల పుట్టింట్లో ఉంది. ఏమిలాఉన్నా ఇంట్లో నిద్రలేస్తే అందరూ బైటపనులమీద వెళ్ళేవాళ్ళేగదా? ఆ పిల్లముండ తన చేతనైనంత ఏదో చేసేది. ఇప్పుడదీ ఉళ్ళో లేదాయె." అంది డానకమ్మ.

శకుంతల పుడుసు పోయించుకుని వేణు పట్టుదలమీద ఆపరేషన్‌కూడా చేయించుకుని దారికొస్తూ పరీక్షలయి ఖాళీగా ఉన్న గిరిజని తనతో తీసుకెళ్ళింది.

ఇన్ని సమస్యలు, తన ఊపిరిసలపని పని వీటిమధ్యకూడా నీరిమ గుర్తుకి రాకపోవటం లేదు అప్పుడప్పుడూ వేణుకి. వద్దనుకున్నా ఆమె జ్ఞాపకాలు తనిన్ని వదలటంలేదు. ఆమె దీనినుంచి వెళ్ళిపోయేటప్పుడు లైటుకింద నిలబడి ఆదో కోసం ఎదురుచూస్తున్నప్పుడు కనిపించిన ఆ మొహంలోని వింతకాంతి. నిశ్శబ్దంగా తన కూడాగాలు విన్నతీరు అవన్నీ తల్చుకుంటే, ఆమె తన మామయ్యతో అన్న మాటలూ, ఆ తర్వాతి మార్పూ ఇవన్నీ తన భ్రమేమోననీ, ఆ నిష్కల్మష వదనంలో నిండుదనమే తప్ప వెకిలిదనం లేదనీ అనిపిస్తోంది.

ఆమె తన మనసుమీద ఇంత బలమైన ముద్ర ఎలా వెయ్యగలిగింది? అనుకుంటాడు. ఇంతకీ ఆమె ఎక్కడో సుఖంగానే ఉండి ఉంటుంది. తనెందుకు ఇలా ఆమె జ్ఞాపకాలలో కలవరపడాలి? అని అనుకుంటాడు.

[యింకా వుంది]

## లేఖలు

### భారతభూమి

అయ్యా, వివిధ భాషలు వివిధ సంస్కృతులు గల మన ఇండియాను, సహజంగానే పరాయి దేశం వారు బలహీనం చేయడానికి అనేక రకాలైన అలజడులు సృష్టిస్తారు, యింత పెద్ద దేశంలోని పెద్దపెద్ద రాష్ట్రాలని విడగొట్టి, ప్రత్యేక దేశాలుగా చేయాలనే ఆలోచన సహజంగా పరాయి దేశాల వారికి వుంటుంది. ఒకప్పుడు పాకిస్తాను యిండియాలోదే! అ దే విధంగా యిండియాను వివిధ దేశాలుగా చేయగల అవకాశం కోసం ఎదురుచూస్తారు. పంజాబులోని పరిస్థితి అదే అని పేరే చెప్పనక్కరలేదు. మన దేశాన్ని మనం ఏక మనస్కులగా వారంలాగు ఉండి రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. మన యిండియాలో గల సకలాని సంస్కృతి ఈ భూమి మీద మరే ప్రదేశంలోనూలేదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒక విధంగా మన భారతభూమి, ఈ భూమండలానికే గుండెకాయ లాంటిది. మన బలహీనత ఎదుటి వారికి బలం అన్నట్లుగా యిండియాలోని వారు బలహీనతని పరాయి వారు ఉపయోగించుకోగలరు.

అందుకు మన భారతీయు లందరు ఏక మనస్కులగా వారై మన దేశాన్ని మనం అన్ని విధాలా రక్షించుకుందాం!

ఆ అవసరం ఎంతైనా వుందని పిస్తోంది. మనదేశం అభివృద్ధి మన చేతులోనే వుంది.

కొంచల రామం, 9.238, గౌరీ శంకరపురం, గుడివాడ-521301.

### మంచినీటి సమస్య

అయ్యా, మంత్రిపాలెం గ్రామములో టాంక్ కట్టించిన ఆ నడ్చే నీడ మంచి నీరుకాపు అందువలన మంచినీటికి దూర ప్రాంతములకు వెళ్ళవలసి వున్నది, ప్రభుత్వము వారు దోరింగ్‌లుగాని బావులుగాని తవ్వించవలసినదిగా ప్రార్థన.

కె. రాజేష్, తండ్రి లక్ష్మయ్య, మంత్రిపాలెం, (గుంటూరు) - 522260.

### కలం స్నేహం

అయ్యా, నాకు కలంస్నేహము చేయాలని ఉంది. నాతో కలంస్నేహము చేయాలి అనుకొన్న వారికి ఇదిగో చిరునామా!

ఎస్. చంద్రశేఖర్, కాషియర్, కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం.

# దూరదర్శనం

లత

సోమవారం కార్యక్రమంలో ఉట్టి మీద- జానపదగేయం ఎంతో బాగుంది. గాయని పేరు ఎనౌన్సరు చెప్పలేదు. ఓపెనింగ్ ఎనౌన్సుమెంటులో చెప్పాలి. నమ్మకాలు, నిజాలు, రచన చిగళ్ళ రాజేశ్వర చక్రవర్తి. ఈ నాటిక నాలుగు నిమిషాలు చూసిందాం. ఇది ఎంతకాలంలో తీసుకోవలసిన ఆగ్రహత్త లందామా? టైటిలు పేరుగా ఉంది, ఏమిటో మరి?

మంగళవారం: చేవపతి ప్రభాకర రావు చక్కని లలిత సంగీత గాయని. మొదలైన ఇతర భాషలపాటు దేశ భాషలలో కలిసి ఉండడం భారతీయ భాష అయింది. ఉర్దూకి రిపిలేదు గాని అరబ్బీ లిపిని వాడేయడం. బహ్మనీ సుల్తానులు గోల్కొండలో రాజ్యం అయిన అనంతరం చదువుషాహీ కాలంలో సుల్తాను కులీ కుతుబ్ షాహీ టైటుకి ఉర్దూ బాగా ప్రచారంలోకి వచ్చింది. రాజభాష పార్సీ మాట్లాడే భాష ఉర్దూ, ప్రజల భాష తెలుగుగా వాడు సాధించారు. కృష్ణదేవరాయలకన్నా, ఇబ్రహీంషాహ

టి. వి. సీరియల్ 'వెన్నెల వేట' లో అడబాల, సాయిచంద్, రూప

వలుకులేనియ తల్లి పవళించెను. పాట బాగుంది. ఉచ్చారణలో తేనియా తీయనా: అన్న అనుమానం వస్తున్నది.

అదిగో అల్లదిగో – శ్రీ మల్లిక్‌గారు బ్రహ్మాండంగా పాడతారు. ఈ రోజు ఆ పాట వింటే ప్రాణం లేచొచ్చింది.

విద్యే శరణంగచ్ఛామి- నాటిక- రచన శ్రీ అర్జునరావు వయోజన విద్య మీద నాటకం అయినా నడపటం బాగుంది.

బుధవారం: తెలుగూ ఉర్దూల సామీప్యత గురించి దాశరథి, శ్రీ [illegible] పాల్గొన్నారు. [illegible] dia and 162,400 [illegible] RDSO Drg. Nos. [illegible] IS specifica- [illegible]

అనేది ఉర్దూ జబాన్- సైనిక భాష అన్నాడు దాశరథి.

అయితే ఈ భాషలో అరబ్బీ పార్సీ మాటల్తో ఈ తెల్లగొరతనం లాటి పాటలు ఉర్దూలో చాలా వచ్చాయి. స్వాతంత్ర్యోద్యమంలో ఉర్దూ చాలా ప్రాధాన్యత పొందింది. ఉదాహరణ ప్రేమచంద్ వ్రాసిన నవలలు అన్నాడు శ్రీదాశరథి. ఓలేటిపార్వతీశం గారి ప్రశ్నలూ దాశరథిగారు చెప్పిన పద్యాలూ వ్రాయటానికి కలానికి వేగం చాలలేదు. దాశరథిగారి ప్రసంగం చాలా బాగుంది. ఆ మాట కొస్తే ఇంగ్లీషు కళాసీం భాష అంటాడు.

గురువారం అడవి- సినిరెట్టి రచన పురుషాహంకారం గురించిన కథ- దాగానేఉంది. మామిడిపళ్ళు- గురించి సుంకర కనకారావుగారి ప్రసంగం- ఆంధ్రప్రదేశ్‌లో మామిడి పళ్ళ గురించి ఇలా అన్నాడు. వానలు సకాలంలో పడనందువల్ల మామిడి పంట సరిగా దిగుబడి కాలేదన్నాడు- చిత్తూరు కలెక్టరు మామిడిపండ్ల రసానికి పనికి వస్తుంది. పశ్చిమ గోదావరిజిల్లా విశాఖ జిల్లా కడప రాజంపేట మామిడి పంట ఎక్కువగా ఉంది. సరాసరి ఢిల్లీ వర్తకులు లైరులో మాట్లాడుకుని ఎగుమతి చేస్తున్నారు. ఆలేళ్ళనుంచీ వైట్వే పాగస్లు దొరక్క లారీల్లో ఎగుమతి చేశారు. మళ్ళీ 84లో వరి స్పెషల్సు ఇచ్చారు వైట్వేవారు- ఈ ఎగుమతి అయిదురోజులు ప్రయాణించి ఢిల్లీ చేరుకుంటుంది మామిడిలో తొంభయి రకాలున్నాయి, మనకు తెలిసినవి రసం బంగినపల్లి వగైరాలన్నాడు కనకారావుగారు.

శుక్రవారం: కుక్క లూ, వాటి బాధలూ. అలవాట్లూ పెంపకంలో తీసుకోవాల్సిన శ్రద్ధ గురించి కుక్కని కార్యక్రమం చూపించారు. మానవుడు అటవికుడుగా ఉన్నప్పటి మొదటినేస్తం కుక్క. అతనితోపాటు అదీ పరిణామం పొంది తెలివి నేర్చుకుంది. బుల్లి కుక్క పిల్లని ప్రేమించని వారెవరూ ఉండరు.

కాలమే స్వర్ణయుగం. అతియ రామరాజు ఆశ్రయం అతను కోరాడు, వారి సహాయంతో గొల్కొండ గెల్చుకొని భాషా సాహిత్యాలు సేవచేశాడు. తెలుగు విషయంలో అవి స్వర్గయోగం సారంగు తమ్మయ్యకండుకూరి కృష్ణరాయ కృష్ణయామాత్యుడు మొదలైన కవులు ఆయన ఆస్థానంలో ఉండేవారు.

మనకి షట్భాషలవత్తులు ఉండగా ఇబ్రహీంని ఏడవ చక్రవర్తిగా భావించారు. ఆధునిక కాలంలో రచయితలు ఉర్దూ తెలుగుల్ని వాడుతూనే ఉన్నారు. అహ్మద్ కులీకుతుబ్‌షా ఉర్దూలో కవిత్వం వ్రాశాడు. అది గజలీ ఉర్దూ అంటే ప్రజల భాష రాజమల్లారెడ్డి ఈయన ఆస్థానకవి. తన కవితలో తెలుగు సంస్కృతాలు బాగా వాడాడు అహ్మద్ కులీ. గరిమెళ్ళ సత్యనారాయణగారు రచించిన క్రమశిక్షణ నేర్పుదామని ఎన్నితంటాలు పడ్డా మా కుక్క భీముడు చస్తే మాట వినడు అని గతజన్మల్లో పైవం సొమ్ము తిన్న అర్చకుడేమో అనిపిస్తుంది. టి.వి. కార్యక్రమాలమీదదాని అభిప్రాయాలు మనం కాదనలేం. సంగీతం వింటుంది వచ్చని కార్యక్రమాలొస్తే మొరుగుతుంది. మొత్తానికి కుక్క తెలివిగలది

శనివారం: షేక్స్పియర్ మహాకవి నాటిక యాజయా లైకిట్. అదవిలో గాయక బృందంలో హీరో కలుస్తాడు. తన ప్రియురాలు రోజవిండ్‌మీదకవితలు చెట్లమీదవ్రాస్తాడు. గాయనీబృందంలో ఒక నటి నన్నే లోవ్ వింథ్ అనుకో– ప్రేమ లేదు గీమా లేదు. అంటుంది- వైలాగలుదాగున్నయ్యాలరాజు. నినిమా చాలా చక్కని పాటల కాకి మజిలీ కడ సాగుంది. నాగేశ్వరరావుగారు అప్పుడు బంగారం చేశు. *

"భూత్‌బంగ్లా" పాటల రికార్డింగ్ ముహూర్తోత్సవ దృశ్యం.

# "భూత్‌బంగ్లా" పాటల రికార్డింగ్

యువదర్శకుడు పి. బాబు దర్శకత్వంలో చెంచులక్ష్మి పిక్చర్స్ అనే నూతన సంస్థ నిర్మిస్తున్న "భూత్ బంగ్లా" చిత్రం యిటీవల ఎ.వి.యం. స్టూడియోలోని "ఇ" థియేటర్‌లో రెండు పాటల రికార్డింగ్‌తో నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వి.సి. మునిరత్నం సమర్పణలో యం. రామరాజు తొలిసారిగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## సినిమా వార్తలు

"కొండమల్లి కోనలోనా-
బొడ్డుమల్లి తోటలోనా-
ఆ తోడు పొంగువ్వలూ,
అదేనూ చెమ్మచెక్కలూ"

అనేపాటను ఎస్. పి. శైలజ పాడారు.

"అమ్మడు గుమ్మడి పువ్వేరా
కమ్మనితాతిరి కొలువెరా"

అనేపాటను కుమారి లలితా సాగరి పాడారు. ఈ రెండు పాటలను జాలాది రచించగా సంగీత దర్శకులు రాజ్-కోటి స్వరకల్పనలో రికార్డుచేశారు.

అనూరాధ, గాయత్రి, దిస్కోశాంతి జానకి, మలేషా, గిరిజ, ఈశ్వరరావు: సగేష్. నూతన నటులు రవికిరణ్, చంద్రబాబు, ఎస్. వి. సుబ్బారావు, రవీంద్రరెడ్డి, రవికుమార్, రవిరాజ్ నటించే ఈ చిత్రం పెంచలకోన అడవులలో గూడూరు ప్రాంతములలో ఈ నెలాఖరునుండి మొదలవుతాయి.

రోహిణీకృష్ణ మాటలు, జాలాది పాటలు, రాజ్‌కోటి సంగీతం, దివాకర్ కెమెరా, బేరా అప్పారావు ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు.

– శ్రీనివాస్

# బెత్తం ఉపయోగించని ఉపాధ్యాయుడు

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పరిసర ప్రాంతాలయిన వీరవాసరం, శృంగవృక్షం, భీమవరం ప్రాంతాలలో ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఆ ప్రాంతపు ప్రజల్లో ఒక ఆదర్శ వ్యక్తిగా పంచి అభిమానాన్ని మూటగొన్న విశిష్టవ్యక్తి శ్రీ సి. యస్. సోమయాజులు.

ప్రస్తుతం అమలాపురంలో తన రెండవ కుమారుడు శ్రీ సి. వి. సర్వేశ్వరశర్మ దగ్గర రిటైర్డ్ జీవితాన్ని గడపదలచిన సంవత్సరాలుగా అనేక గ్రంథాలను అధ్యయనం చేస్తూ గడుపుతున్నారు.

దాదాపు ముప్పయి సంవత్సరాలకు పూర్వం పనిచేసిన వీరవాసరం ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థులు ఇచ్చే వరం అయినను తమ అభిమానాన్ని, గౌరవాన్ని పురస్కరించుకుని ఘనంగా సన్మానించారు. సమాజంలో ఉపాధ్యాయుడికి ఎంతటి గౌరవస్థానం ఉంటుందో తెలుసుకునేందుకు శ్రీ సోమయాజులు ఒక ఉదాహరణగా పేర్కొనవచ్చు.

1916 మే 12న జన్మించిన శ్రీ సోమయాజులు విశాఖపట్టణంలో బాల్యాన్ని, విద్యార్థి దశను కాకినాడ సి.ఆర్. కళాశాలలోను పూర్తిచేసుకుని ఉపాధ్యాయుడిగా మిషన్ పాఠశాల భీమవరంలో జీవితం ప్రారంభించారు. ఆ తరువాత ఇప్పుడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలుగా పిలువబడుతున్న ఉన్నత పాఠశాల్లో నిడుదవోలు, వీరవాసరంలో ఉపాధ్యాయుడిగాను, అత్తిలి, ఆకివీడు, శృంగవృక్షం, జుమ్మూరు, కొవ్వలి, లంకలకోడేరు, అచంట పేరవరం, ఆకివీడులో ప్రధానోపాధ్యాయుడిగాను పని చేశారు. 1937 ఫిబ్రవరిలో ప్రభుత్వ

సి. యస్. సోమయాజులు

సంస్కృత పండితుడు కీ. శే. దర్భా సర్వేశ్వర శాస్త్రి ప్రథమపుత్రిక సుబ్బలక్ష్మితో వీరికి వివాహం అయింది. అయితే 1986 మార్చి 23న శ్రీ సోమయాజులుకు సతి వియోగం కల్గింది.

ముప్పయి సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎన్నడూ శ్రీ సోమయాజులు బెత్తం ఉపయోగించలేదు. ఏ విద్యార్థినీ "ఒరేయ్" అని పిలవలేదు. 1954లో నైన్సు విద్యార్థులకు పాఠశాల స్థాయిలో మంచి అవగాహన ఉండాలని ఏన్నో నైన్సు ఎగ్జిబిట్స్ తయారు చేసేవారు. ఎంతటి క్లిష్టసమస్యనైన సులువుగా పరిష్కరించడం శ్రీ సోమయాజులు ఆయుధం నిశ్శబ్దం. కళ్లతో పాఠశాలను పరిపాలించిన ఈయన అటు విద్యార్థుల మన్ననలేగాక ఉపాధ్యాయుల అభిమానాన్ని దోచుకున్న ప్రతిభాశాలి.

ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడిన ఎందరో విద్యార్థులకు తన ఇంట స్థానం కల్పించి తన పిల్లలతో సమానంగా వారి విద్యాభ్యాసానికి సహాయపడిన విశాల హృదయుడు ఈయన.

గడియారం తప్పుతిరగాలేమో గాని శ్రీ సోమయాజులు స్కూలుకు వెళుతున్నారంటే ఉదయం ఎనిమిదిన్నర గంటలయినట్లని చెప్పుకునేవాళ్ళు. సెలవు దినాల్లో కూడా పాఠశాలకువెళ్ళి గార్డెన్ గురించివచాలా ప్రత్యేకశ్రద్ధ తీసుకునేవారు.

పిల్లలంటే అమితంగా ఇష్టపడే శ్రీ సోమయాజులుగారు రాత్రి దీపపు వెలుతుర్లో గోడమీద రకరకాల జంతువుల బొమ్మల నీడలను చేతివేళ్ళతో ఎర్పరచి పిల్లలకు అనుకరణ, సృజనాత్మక ధోరణులు అలవడేందుకు కృషి చేసేవారు. వారిని కొంత మంది మేజిక్ మాస్టారుగా ఇప్పటికీ గుర్తుంచుకోవడం మరొక విశేషం.

వీరి పూర్తి పేరు శ్రీ చావలి సూర్యనారాయణ సోమయాజులు. ఇప్పటికీ వీరి రెండవ కుమార్తెకు శ్రీ సర్వేశ్వర శర్మ ఆయన దగ్గర గ్రంథాలు చదివి వివయ విశ్లేషణ సాగిస్తూ ఉంటారు. ఇటువంటి ఉపాధ్యాయులు కొంత మందికి అరుదుగా జీవితంలో తారసపడుతూ ఉంటారు. అది ఆ విద్యార్థుల అదృష్టం. అలాంటి అదృష్టవంతులలో నేనొకడిని.

– కె. భీమరాజు

# మన మండలాల అధ్యక్షులు

## తాళ్ళపూడి మండలంలో స్త్రీలకు మరుగుదొడ్లు

తాళ్ళపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా యెన్నికైన శ్రీ పొలమూరి సుబ్బారావు నిష్కలంక కాంగ్రెసు కార్యకర్త. ప్రముఖ కాంగ్రెసు నాయకులు కీ॥శే॥ అల్లూరి సర్వారాయుడునాయకత్వంలో పూర్తికాలం కాంగ్రెస్ ఆశయాలకు కృషి చేస్తున్న శ్రీ సుబ్బారావు యస్కియస్.యల్.సి. చదువుకున్నాడు. అన్నదేవరపేట స్వగ్రామం. 55 సంవత్సరాల వయస్సు. సుమారు 35 సంవత్సరాల నుండి గ్రామీణ వైద్యవృత్తి చేపట్టి ప్రజా సేవ చేస్తున్నాడు.

తమ మండలంలో 19 గ్రామాలు 11 పంచాయితీలు వున్నట్లు చెప్పాడు.

మంచినీటి సమస్య తీవ్రంగా వుందని వీలైనన్ని బోరుబావులు త్రవ్వించుచున్నట్లున్న టాంకులద్వారా కూడా సరఫరా చేస్తున్నట్లు చెప్పాడు. ఆర్థిక మంత్రి బ్రోత్సాహకరంగా లేవన్నాడు.

గత వరదలలో సుమారు చేయియెళ్ళ కూలిపోయాయని. అందు ఇప్పుడు 150 మంజూరైనాయని, యీ విషయంలో దాదియంలో అసంతృప్తి వుందన్నాడు.

లోగడ కొన్ని గ్రామాలలో యిళ్ళ పట్టాలు పట్టాలు యిచ్చారని, యింకనూ గ్రామాలలోని సుమారు 2 వేల మందికి పట్టాలివ్వవలసి వుందని చెప్పాడు.

ప్రాథమిక విద్యప్రగతి సాధించవలసివుందని, కొన్ని పాఠశాలలకు భవనాలు సమకూర్చాలని చెప్పాడు.

అడవిదుంపలకు మరుగుదొడ్లు సమస్య గ్రామాలలో తీవ్రంగా వుందని, దీని పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత యివ్వాలని నిర్వయమని చెప్పాడు.

ప్రభుత్వ అనుపత్రి కలదని అందు గణనీయ సంఖ్యలో చికిత్సలకు ప్రజలు వస్తారని అదిపాకలంలో నడుస్తోందని, భవన నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పాడు.

మండలం గ్రామాలకు రోడ్లు చేయించాలని, గ్రామాలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలని ఆశిస్తున్నామని, గ్రామాభివృద్ధికి పార్టీ రహితంగా, నిష్పక్షపాతంగా కృషి చేస్తానని చెప్పగా అధికార్ల సహకారము కావలసి వున్నదని చెప్పాడు.

## పరుచూరు మండలంలో మరచినీటి సౌకర్యం

పరుచూరు మండల ప్రజాపరిషత్తుకు తెలుగుదేశంపార్టీ తరపున అభ్యర్థిగా ఎన్నికయిన శ్రీ గోరంట్ల వీరయ్య చౌదరి పరుచూరు మండలంలోని నీర్నపాలెం గ్రామంలో 1940లో జన్మించారు. వీరు తెలుగులో బి.ఎ. పట్టభద్రులై మద్రాసు లా కళాశాలలో న్యాయశాస్త్రములో ఉత్తీర్ణులై చలనచిత్రరంగంలో కూడ చక్కని ప్రవేశం సంపాదించారు.

మంచి మనసున్న కళాకారుడుగా మిత్రుడుగా అందరికీ సుపరిచితుడు. శ్రీ [illegible] యాలమ చారి ఎన్నిక ప్రజలలో వ్యాప్తి చేయుట, బడుగు వర్గాలకు గృహ వసతి కల్పించుట, క్రాంతి పథకపు సహకారాన్ని విస్తృతంగా ప్రజల మధ్యకు తీసుకు వెళ్ళుట, విద్యారంగము అభివృద్ధి అన్ని రంగాలలో ప్రజాసేవకు ఎక్కువ ప్రమయం కేటాయిస్తామన్నారు. తన పరిధిలో [illegible] అమలు పరచుటకు అందరి సహకారాన్ని అందుకుంటానని" శ్రీ చౌదరి చెప్పారు.

# మరో 20 బోరింగులు మంజూరు

తాడిపత్రి, మే 29: పట్టణంలో మంచినీటి ఎద్దడి నివారణకు 20 బోరింగులు వేసేందుకు కౌన్సిల్ మంజూరీ తీసుకొన్నామని మునిసిపల్ కమీషనరు శ్రీ జె. రంగయ్య చెప్పారు. గత రెండు నెలలలో 15 బోరింగులు వేశామన్నారు. బాడుగ ట్రాక్టరులతో ఆయా ప్రాంతాలకు నీరు సరఫరా చేస్తున్నామన్నారు. నెహ్రూనగర్ పార్కులో నిర్మిస్తున్న రిజర్వాయరును వీలయినంత త్వరగా పూర్తి చేయాలని చైర్మన్ శ్రీ ప్రభాకరరెడ్డి అనంతపురం ప్రజారోగ్య ఇంజనీరింగు శాఖవారిని కోరారు.

## పక్పోర్టు స్థలం పేదలకు పంచాలి

యాడికి గ్రామంలోని 14 ఎకరాల పక్పోర్టు స్థలంలో సగం హైస్కూలు ఆట స్థలానికి కేటాయించి మిగతా సగం పేదలకు ఇళ్ళ స్థలాలుగా పంచాలని సర్పంచి శ్రీ దాంపుడు సూదన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ స్థలాన్ని కొందరు ఆక్రమించే ప్రయత్నంలో వున్నారని ఆయన అన్నారు.

ప్రధాన వీధిలోతారురోడ్డు వేయడాన్నిరు. 50 వేలు ఇచ్చు చేయనున్నట్లు సర్పంచ్ చెప్పారు. మార్కెటురోడ్డునకు రు. 20 వేలు మంజూరయ్యాయని, త్వరలో పని మొదలవుతుందని అన్నారు.

## గడువు పొడిగించాలి

సహకార రుణాల వడ్డీ మాఫీ గడువు డిసెంబరుదాకా పొడిగించాలని భూ తనఖా ద్వారాలు మాజీ కోశాధికారి శ్రీ డి. నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. రజపుతో అల్లాడుతున్న రైతులకు విరివిగా రుణాలు యివ్వాలన్నారు. బడిసి బోరింగులు 250 అడుగుల లోతుకు వైగా చేయాలన్నారు.

## డాక్టరమ్మను వేయండి

తాడిపత్రి, మే 29: యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదుగురు డాక్టర్లకు బదులు యిద్దరే వున్నారు. డాక్టరమ్మ లేక పోవడంతో గర్భవతులు, మహిళా రోగులు సతమతమవుతున్నారు. కేంద్రంలోని యిద్దరు డాక్టర్లు కూడా రోగులను సరిగా చూడరని సర్పంచ్ శ్రీ దాంపుడు సూదన్ ఆరోపించారు.

గుత్తి నుంచి ప్రతి శనివారం ఈ ఆరోగ్య కేంద్రానికి పటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడానికి డాక్టరమ్మ వస్తారు, వారానికి ఒక రోజును మాదు రోజులకు పెంచాల్సిన అవసరం వుంది. కు.ని. ఆపరేషన్ల కోసం శనివారం కాక యితర రోజులలో వచ్చే మహిళలను గుత్తికి వెళ్ళవలసిందని స్థానిక డాక్టర్లు సంహా యిస్తున్నారు. వెంటనే డాక్టరమ్మను నియమించాలని, మిగతా డాక్టర్ల ఖాళీలను భర్తీ చేయాలని సర్పంచ్ కోరారు.

## అగ్ని ప్రమాదంలో 3 లక్షల ఆస్తి నష్టం

మిర్యాలగూడ, మే 29: స్థానిక సీతారాంపురంలో ఒక గిడ్డంగి. ప్రక్కనున్న కోళ్ళఫారం కాలిపోగా మూడు లక్షలరూపాయలఆస్తినష్టమైంది. సోములు భిక్షం, మరో వ్యక్తి పంట్లు నిలవపుంచే తన గిడ్డంగికి నిప్పుపెట్టి పారిపోయాడంగా తాను హూతానని గిడ్డంగి యజమాని శ్రీ సాంబయ్యపోలీసులకుఫిర్యాదులో ఆరోపించారు.

పెట్రోల్ ఎక్స్‌చేంజ్ నుంచి ఉలుకూ పలుకూ లేకపోవడంతో ఫైర్‌స్టేషనుకు ఫోన్‌చేసే ప్రయత్నంకూడుకుని మనిషిని పంపి వారిని రప్పించేలోగా అంతా కాలి బూడిదై పోయిందని శ్రీ సాంబయ్య చెప్పారు. మంటలలో 600 కోళ్లు, రెండు స్కూటర్లు, రెండు లారీల పంట్లు రు. 16 వేల నగదు కాలిబూడిదై పోయాయన్నారు.

అగ్నిప్రమాద స్థలాన్ని ఎం.ఆర్.ఐ. శ్రీ ఎం. మాలిక్యం. సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ దాంక్రిష్ణారెడ్డి సందర్శించారు శ్రీ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధిలేని అహోబిళ క్షేత్రం

అళ్ళగడ్డ, మే 29: అహోబిళ క్షేత్రాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ పరిధి నుంచి తీసుకురాదలచిన అవసరం వుంది.

ఈ పురాతన సుప్రసిద్ధ క్షేత్రం ప్రస్తుతం తమిళనాడు నార్త్ ఆర్కాట్ జిల్లా సుబ్బుడులోని అహోబిళ మఠం వారి ఆధీనంలో వుంది. వారు క్షేత్రం అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. యాత్రికులకు సరిపోను వసతిగృహాలు లేవు. పంచి నీటివసతి లేదు. వాత్తగా సత్రాలు కట్టించి, బోరింగులు వేయాల్సిన అవసరం వుంది. రహదారిని మరమ్మతు చేయించాలి. సత్రాలలో ఏర్పాటుచేసిన ఆయుర్వేద, పశుచైతన్య కాంపులు సొంత భవనాలు కట్టించాలి. నిత్యంవికి గృహాలు, కల్యాణ మండపంకూడా నిర్మించాలి.

## ఎచ్చెర్ల మండలంలో పేదలకు సబ్సిడీపథకాలు

పొందూరు, మే 29: సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద ఎచ్చెర్ల మండలంలోని కుప్పిలి, దోమాం, ఎచ్చెర్ల బొంతలకోడూరు, ముద్దాడ, జరిసినాయుడు పేట, ధానోజీరావుపేట, కొయ్యాల గ్రామాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో వివిధ సబ్సిడీ పథకాలను అమలుచేయడానికి నిర్ణయించినట్లు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ వి.వి.రమణారెడ్డి తెలియజేశారు.

ఈ గ్రామాల్లో వర్తమాన (1987-88) ఆర్థిక సంవత్సరంలో 240 మంది బడుగువర్గాలవారికి దుక్కు పశువులు, బండి, దీప్లు, గొర్రెల పెంపకం, ఆయిల్ యింజన్లు, వ్యవసాయ దావుల నిర్మాణానికి సబ్సిడీ, మార్జినల్ మనీ మేళవింపుతో వివిధ వాణిజ్య బ్యాంకుల ద్వారా పరపతి సౌకర్యం కల్పించనున్నట్లు శ్రీ రమణారెడ్డి చెప్పారు. (ర)

## సహకార ఎన్నికలలో ఫొటో గుర్తింపు కార్డులు

విజయనగరం, మే 28: ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాల సభ్యులందరు తమతమ సంఘాలకు రెండు పాస్ పోర్టుసైజు ఫొటోలను 1987 మే 31 లోగా అందచేయాలి. అలా చేయడంవల్ల అధికారులు ఫొటో గుర్తింపుకార్డులు జారీ చేయడానికి వీలుఅవుతుంది. జూన్ 10 లోగా జారీచేయడానికి వీలు ఏర్పడుతుంది అని జిల్లాకలెక్టరు శ్రీ టి. సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఎన్నికలలో ఫొటోగుర్తింపుకార్డు చూపని సభ్యులు కొత్త కార్యవర్గం ఎన్నికలలో పాల్గొనడానికి అర్హులుకారు. అర్హత లేని ఎన్నికలకూడా పాల్గొనడానికి వీలు లేదు.

జూన్ 22న వీవనింగ్ చక్కెర కర్మాగారానికి 25న 17 చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరుగుతాయి. జూన్28న విజయనగరం డివిజనులో 74 పి.ఎ.సి.ఎస్.లకు30న పార్వతీపురం డివిజనులో 79 పి. ఎ. సి. ఎస్. లకు ఎన్నికలు జరుగుతాయి.

నాలుగు లక్షలమంది ఈ ఎన్నికలలో పాల్గొననున్నారు. (ర)

## అప్నా ఉత్సవ్ ఫొటో ఎగ్జిబిషన్

అనంతపురం, మే29: నాగపూర్‌లోని దక్షిణ మధ్య మండలం సాంస్కృతిక కేంద్రంవారు ఏర్పాటు చేసిన అప్నా ఉత్సవ్ ఫోటో ఎగ్జిబిషన్‌ను స్థానిక ఎం.ఎల్.ఎ. శ్రీ ఎస్.రామకృష్ణప్రారంభించారు. ఈ తరహా ఎగ్జిబిషను జాతీయ సమగ్రతా పరిరక్షణకు రోడ్డుపడటంలో పాటు వివిధరాష్ట్రాలలోని జానపద నృత్యాల అధ్యయనానికి తోడ్పడతామని ఎమ్మెల్యే అన్నారు. ఎగ్జిబిషన్ ఏర్పాట్లలో సహకరించిన జిల్లా సాంస్కృతిక వ్యవహారాల పరిషత్తుకు ఎగ్జిబిషన్ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. (వి)

# అగ్నిబాధితులకు పునరావాసం

ధర్మవరం, మే 29: అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన నేతపని వారు, ఇతర అంహీనవర్గాలవారికి పట్టణ శివారులోని 80 ఎకరాలలో ఒక పట్టణం నిర్మించనున్నట్టు స్థానిక ఎమ్మెల్యే శ్రీ నాగిరెడ్డి చెప్పారు. ఇందుకోసం చెన్నకేశవస్వామిఆలయం భూములను కౌలుకు తీసుకుంటూ మన్నారు. వివిధ ఆర్థిక సంస్థల సహాయ సహకారాలతో చెన్నకేశవపురం పేర నిర్మించనున్న ఈ పట్టణంలో 1650 యిండ్లు నిర్మిస్తామన్నారు.

పట్టణపరిధిలోని శ్రీ సత్యసాయిబాబా అగ్నిబాధితుల పునరావాసానికి లక్షరూపాయలు విరాళం యిచ్చారు. ఈ మొత్తాన్ని కొత్తపట్టణంలో పైపులైనుకు వినియోగిస్తారు. ఒక అంతర్జాతీయసంస్థ రెండులక్షల వ్యయంతో ఆస్పత్రిని, నాగార్జునవిద్యుత్ సంస్థ మరో రెండు లక్షల ఖర్చుతో పాఠశాల భవన నిర్మాణానికి సంసిద్ధత వ్యక్తంచేశాయి. పట్టణ ప్రణాళికా డైరెక్టరు రు. 18 లక్షల ఖర్చుతో కొత్త పట్టణానికి ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తారు. యూనివర్సిటీ జాతీయ సేవాపథకం విద్యార్థులు రోడ్లు వేస్తారు.

## సూపర్వయిజరు ఘెరావ్

ధర్మవరం పట్టణంలోని పాండురంగస్వామి గుడి వీధి ప్రజలు కుళాయిలలో నీళ్ళు రానందుకు మునిసిపల్ సూపర్వయిజరును ఘెరావ్ చేశారు. ఆ వీధికి దాదాపు 25 రోజులుగా నీళ్ళు విడుదలనందుకు రెచ్చిపోయిన ప్రజలు కోపం పట్టలేక ఈ సాహసానికి పాల్పడిగట్టారు. ఆ వీధిలో కుళాయిలు తక్కువ. నీటి పుష్కలంగా వదిలిన రోజుల్లోనే వీధిలో వున్న జనాని కరతకూ సరిపోవు.

మునిసిపల్ చైర్మన్ జోక్యం చేసుకుని రెండురోజులలోగా ఆ వీధికి నీళ్ళు వచ్చే ఏర్పాటు చేయిస్తానని హామీయిచ్చి ఘెరావ్ విరమింపచేయించారు.

## పౌదుపు సమావేశం

ధర్మవరం మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో జాతీయ పొదుపు సంక్షేమ కర్తల సమావేశం ఏర్పాటయింది. మండల అధికారి శ్రీ కె. టి. విశ్వనాథ్ విస్తే అధ్యక్షత వహించారు. ఈ మండలంలో జాతీయ పొదుపు కమీషను ఏజెంట్లు 20 మంది వున్నారు.

## కొత్తూరు ప్రాంతాన ఎన్నికల సందడి

కొత్తూరు, మే 29: రానున్న సహకారసంఘాల ఎన్నికల సందర్భంగా సభ్యులను చేర్పించటం మొదలయింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులే సభ్యత్వమును చెల్లించి పోటోలు వేయించి గ్రామీణ ప్రాంతాలు తిరిగి సభ్యత్వం చేర్పిస్తున్నారు. అసగా వెయ్యిమంది సభ్యులకు వదిహేను వేల రూపాయలు బట్టు చేస్తున్నారు. అభ్యర్థి రు. 15వేలు మొదలు రు. 40 వేల వరకు కర్చు చేస్తున్నారు. ఎన్నికల్లో అభ్యర్థి గెలుపొందిన తరువాత తమపెట్టుబడికే అలోచిస్తారు, కాని చిత్తశుద్ధితో కార్యక్రమాలు చేపడతారా అని కొందరి సందేహం.

ఈ ఎన్నికల సందర్భంలో గ్రామీణ ప్రాంతాల్లో గందరగోళం ప్రారంభమైంది. పార్టీ వర్గవిభేదాలు ప్రారంభమవుతున్నట్లు తెలుస్తోంది.

# ఆస్పత్రిరేట్లపై విమర్శలు

కదిరి, మే 29: ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులనుంచి చార్జీలు వసూలు చేయాలనే ప్రతిపాదనను ఈ ప్రాంతంలోని వారంతా విమర్శిస్తున్నారు.

ఈ ప్రతిపాదన విడ్డూరమైందని విముక్తజాతుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్.నారాయణ వ్యాఖ్యానించారు. పాలకులు ప్రజలమీద చార్జీల భారంవేయడం భావ్యంకాదని మాజీ మంత్రి శ్రీ అగిశం వీరప్ప అన్నారు. మధ్యతరగతి కుటుంబాల వారు ఆస్పత్రిలో రేట్లవార్త విని మూలిగే సక్కు మీద తాటికాయపడ్డట్టు అదిరిపడ్డారని తెలిపారు. ప్రజలు తెలుగుదేశం పార్టీకు గుణపాఠం నేర్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

పేదల చెమటోడ్చి కట్టించి సంపాదించిన డబ్బును ప్రభుత్వ ఖజానాకు తరలించాలనే యోచన దౌర్భాగ్యకరమైందని మరో మాజీ మంత్రి, కదిరి మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్.ఎం. నిజాంపతి అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం రానున్న రోజుల్లో జుట్టు వస్తు, మీసాలు వస్తు. దేనినా అశ్చర్యపోనక్కర్లేదు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని జనతాపార్టీ కదిరి శాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్. జనార్దన్‌రావు సూచించారు.


రేపటి

ఆంధ్రపత్రిక

ఆదివారం అనుబంధం విశేషాలు!

* షిరిడి సాయి పుట్టపర్తి బాబా ఒకరేనా?
* ఆంధ్ర జాలరి ఎవరికి తెలియదు?
* శ్రీశ్రీ అనుభవానంద
* సాగర గర్భంలోని సంపదలు
* కవి కందుకూరి
* నిజాయితి-కథాని

## గుడిపాడులో భూస్వామి ఇంట్లో దోపిడి: నగలతో పలాయనం

నెల్లూరు, మే 29:

నలుగురు ముసుగుమనుషులు సోమవారం రాత్రి అత్తకూడుకు 20కి.మీ. దూరంలో వున్న గుడిపాడు గ్రామంలో ఒక భూస్వామి యింటిపై దాడిచేసి కత్తులుచూపి బెదిరించి పింగారం వగలు మంగళసూత్రాలు సహా దోచుకుపోయారు. పొట్టి చొక్కాలు, బనియన్లు ధరించివున్న ఆ ముగ్గురు భూస్వామి సోదరుని గాయపరచారు, పొరుగువారు రావడం చూసి చీకట్లో అదృశ్యమయారు.

## శ్రీలంక సేనలకు తీవ్రప్రతిఘటన

కొలంబో, మే 29:

జాఫ్నా ద్వీపకల్పంపై అజమాయిషీ సాధించటానికి ముందుకు సాగుతున్న శ్రీలంక సైనిక దళాలకు తమిళగెరిల్లాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురౌతున్నదని అంతరంగిక భద్రత శాఖ మంత్రి శ్రీ లలిత్ అతులిత్ ముదలి పత్రికల వారితో అన్నాడు.

"మా జవాన్లపై కాల్పులు బాగా జరుగుచున్నాయి. వెల్వెట్టు రాయ్‌లోని ఒక పెట్రోలింగ్ స్థావరంవద్ద మావాళ్ళకు తీవ్ర ప్రతిఘటనలు ఎదురైనాయి. అడుగుడు సిపాయిలను కోల్పోయాం" అని ఆయన అన్నాడు.

వెల్వెట్టురాయ్ అత్యంత శక్తివంతమైన లిబరేషన్ టైగర్స్ ఆఫ్ ఈలం (ఎల్‌టిటిఈ) ప్రభాకరన్ స్వగ్రామం.

శ్రీలంక సైనికుల మరణాలలో పెక్రంటికి మందుగుండు పాతరలు కారణమనీ, అయితే కాల్పులు-తుడుగు కాల్పులు జరిగిన సందర్భాలు కూడా వున్నాయనీ శ్రీ అతులిత్ ముదలి అన్నాడు.

మంగళవారం నాడు జాఫ్నా ద్వీపకల్పంలో సైనిక చర్య ప్రారంభించే తరుణంలో ప్రభుత్వం విధించిన 48 గంటల కర్ఫ్యూను మరో 24గంటలు పొడిగించారు. దీనిని బట్టి సైనిక చర్య పూర్తి కాగందనుకున్న సమయానికి పూర్తికాలేదని విదితమౌతున్నది.

మంగళవారంనాడు భారీ ఎత్తున, ప్రారంభమైన సైనిక చర్యలో 3వేల మంది సిపాయిలుపాల్గొంటున్నారు. వీరిలో 18నుంచి మొదటిరోజునే మరణించారు. ఇప్పటి వరకూ 24మంది సిపాయిలు 80మంది గెరిల్లాలు మరణించారు. గాయపడిన 109మంది సిపాయిలలో 20మంది పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

తమిళ తిరుగుబాటు దారుల్లో కొంతవ రకానికిచెందిన వారు కొందరు అయుధాలు విసర్జించి అదృశ్యమై పోతున్నారని శ్రీ అతులిత్ ముదలి అన్నాడు.

జాఫ్నా ఆగ్నేయ ప్రాంతంలో ప్రతిఘటన బలహీన పడుతున్నట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నాడు.

వెల్వెట్టురాయ్ వద్ద దాదాపు 40 మంది తిరుగుబాటు దారులు సైనిక దిగ్బంధంలో చిక్కారనీ, వారిలో కొంత మంది నాయకులు కూడా వుండవచ్చనీ ఆయన అన్నాడు.

సైనికచర్యలో పౌరమరణాలు ఎక్కువగా వున్నాయన్న వార్తలను గురించి ప్రస్తావించగా "తన అంబెలెన్సీ ఎక్కడి నుంచి వస్తున్నదో తెలుసుకోవాలని వుంది. పౌరమరణాల సంఖ్య కనీస స్థాయిలో వుంది" అని శ్రీ ముదలి అన్నాడు.

ఇలేబదల జాఫ్నాలో అడుగిడరాదని ప్రభుత్వం ఆంక్ష విధించినందున పరస్పర విరుద్ధంగా వినవస్తున్న వార్తల నిజా నిజాలను నిర్ధారించే అవకాశం లేకుండా పోయింది.

ఇదిలా వుండగా తమిళ తిరుగుబాటు దాడులపై సైనికచర్యవల్ల ప్రయోజనం వుండదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి శ్రీలంకలోని భారత రాయబారి ద్వారా పంపిన సందేశంపై అధ్యక్షుడు జయవర్ధనే అగ్రహం ప్రకటించారని అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

"సైనికచర్య వల్ల ప్రయోజనం వుండదని శ్రీ దీక్షిత్ అన్నాడు. అందుకు శ్రీ జయవర్ధనే, అమాట సైగర్స్‌కు, ఈలం విప్లవ సంస్థకు, ప్రభాకరన్‌కు ఎం. జి. రామచంద్రన్‌కూ చెప్పండి. మాదృష్టిలో సైనిక చర్యకు పూనుకున్నది వాళ్ళేనని బదులు చెప్పాడు" అని అధికార ప్రతినిధి పేర్కొన్నాడు

## సోవియట్ రష్యాలో భారత్ ఉత్సవ్

బొంబాయి, మే 29:

జూలై 3వ రష్యాలో భారత సాంస్కృతికోత్సవం ప్రారంభమౌతుంది. అదేరోజున ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌లో భారత కాన్సులేట్ ప్రారంభింపబడుతుందని విదేశాంగ మంత్రి శ్రీఎన్. డి. తివారి ఇక్కడ చెప్పారు.

ఆయన 'ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్' ఆరవ జాతీయ సదస్సులో మాట్లాడుతూ ఇందుకు అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, కౌన్సిల్ జనరల్ నియామకం జరిగిందని, ఉజ్బెక్ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే తాష్కెంట్‌లో భారత కాన్సులేట్ పనిచేయడం ప్రారంభిస్తుందని చెప్పారు.

అణ్వస్త్రయుద్ధాన్ని నిరోధించడం అతి ముఖ్యమైన విషయమని, ఆయుధ పోటీకి స్వస్తి చెప్పడం అవసరమని అయిన అన్నారు.

గవర్నర్ శ్రీఎన్.డి.శర్మ సదస్సును ప్రారంభించారు.

## బాంకులోన్ ఎగేసేదెట్లా?

బాంకులో సంతోషంగా 'లోన్' తీసుకుని, అతికష్టం మీద కొన్నాళ్ళు వాయిదాలు కట్టి, ఇక కట్టలేకకాళ్లు చాచుకొని కూర్చునే వాడు ఎంత మందిలేడు. తీసుకున్నవాడు తీసి మిఠాయి, కట్టవలసి వచ్చినపుడు కారం ముద్ద. అంత కట్టలేక పోతామా అని కొందరిధీమా. డబ్బు వుంటే వాళ్ళ మొహాన పారేస్తాను. అని ఉత్కోచం కొందరికి. 'కొట్టకి ఈ డబ్బు తా ఈడ్వనీ కొన్నాళ్ళు గడుస్తుందిగా' అని కొందరి మొండితనం. ఇవ్వకపోతే చెయ్యని ఇంట్లో ఏముంది గనక-అంటా సీతాపతి పంసారం. అయ్యవారి నట్టిల్లు బాంకులోనే కాదూ ఏ ఋణానుబంధమైనా ఇదే తత్త్వం.

కాని ఒక పేద రైతు నిజంగా కట్టలేకపోయాడు. కర్ణాటక హాసన్ జిల్లాలో కలిహల్లి అనే గ్రామం ఉంది. ఆ ఊళ్లో పన్నయ్య అనే సన్నకారు రైతు అలూరు తాలూకా ప్రయిమరీ కోఆపరేటివ్ లాండ్ డెవలప్‌మెంటు బాంకు నుంచి రు. 30 వేలు అప్పు తీసుకున్నాడు. తన కున్న 1.6 హెక్టార్ల భూమి ని తనఖా పెట్టాడు. అసలు సంగతి దేవుడెరుక కనీసం వడ్డీ కూడా కట్టలేక పోయాడు. బాంకు వాళ్ళు పొలాన్ని వేలానికి పెట్టారు. దండోరా వేయించారు. వేంపాట మొదలయింది. పన్నయ్య మంచివాడు. నమ్మకమైనమనిషి. గ్రామస్థులంతా వేంపాటకు కూర్చున్నారు. వేలం పాటను 5పైసలతో మొదలెట్టారు. 15పైసలు వచ్చేవరకు పాడాడు. బాంకు అధికార్లు అశ్చర్యపోయారు. వేలం రద్దుచేసి వెనక్కి వెళ్ళిపోయారు.

## అంగవికలురకు వరప్రసాదం

న్యూఢిల్లీ, మే 29:

అంగవికలురైన స్త్రీల సౌందర్యం కోసం భారతీయ కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థవాడు చేతివేళ్లతో పని చేసే ఒక చక్రాల కుర్చీని తయారు చేశాడు.

నిశిత పరీక్షలనంతరం గంటకు 15 కి.మీ. వేగంతో నడవగల తంచక్రాల కుర్చీరోజే అవసరమైన వారికి అందుబాటులోకి రానున్నది. దీని ఉత్పత్తి వ్యయము రూ. 2,900/-లు కాగా నెలసరి రూ.1200/- కన్నాతక్కువ ఆదాయంగల వారికి ఉచితంగాను, రూ. 1200/-ల నుండి రూ. 2500/-ల లోపు ఆదాయం గలవారికి 50శాతం రాయితీతోనులభిస్తుంది. దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం అంగవికలురకు విరివిగా పంచిపెట్టినందుకు ప్రధానంగా ఒరిస్సా రాష్ట్రంలోనూ ఈ చక్రాల కుర్చీకి తగినంతగా డిమాండ్ ఉన్నది.

## భారత్-తూర్పు జర్మనీ ఒప్పందం

న్యూఢిల్లీ, మే 29:

తపాలా, టెలికమ్యూనికేషన్ రంగంలో సహకారాన్ని పటిష్టం చేసుకోవడానికి, విస్తరించుకోవడానికి భారత్, తూర్పుజర్మనీలు ఒక ఒప్పందంపై సంతకాలు చేసుకున్నాయి.

## మిల్లువస్త్రాలపై శ్లాబ్ పన్ను అధికమైతే ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 29:

మిల్లు వస్త్రాలపై రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించిన శ్లాబ్ పన్ను ఒక శాతం కంటే అధికంగా విధిస్తే వస్త్రాల వర్తకులు ఆందోళనకు దిగవలసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి, రాష్ట్ర వస్త్రాల వర్తకుల సంఘం సమాఖ్య రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించింది.

వాణిజ్యశాఖ మంత్రితో ఈ విషయంపై చర్చించామని నాలుగుశాతం పన్నును శ్లాబ్ పద్ధతిపై విధించాలని అయన ప్రతిపాదనచేశారని తాము ప్రదేశ పన్నుతోనే ఒకశాతం వాణిజ్య పన్నును వస్త్రాలపై విధించాలని సూచించామని ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ సోమా వెంకటేశ్వర్ గురువారంనాడు పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

మిల్లు వస్త్రాలపై మొత్తం వ్యాపారంపై సంవత్సరం సరళులు శ్లాబ్ పద్ధతికి ప్రభుత్వం అంగీకరించిందని అయితే ఏంత శాతం చెల్లించాలనే విషయంపై వాణిజ్య మంత్రి వస్త్రాల సంఘాల ప్రతినిధులతో జరిగిన చర్చలలో అంగీకారం కుదరలేదని అయన తెలిపాడు.

మిల్లు వస్త్రాలపై నాలుగు శాతం పన్ను విధించి అమలు చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని ఈ విషయంపై వాణిజ్య వర్గాల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం అంగీకరించిందని అయన చెప్పాడు.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

### నోటిఫికేషన్

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీల యొక్క కమిటీలకు ఎన్నికలు ది. 28-6-1987 మరియు 30-6-1987నాడు రెండుదశలలో జరుగును. రాష్ట్రమంతటా ఎన్నికల కార్యక్రమం ఈ క్రింది విధంగా వుండును.

| | 28-6-1987 నాడు జరిగే ఎన్నికలకు | 30-6-1987 నాడు జరిగే ఎన్నికలకు |
|---|---|---|
| 1) నామినేషన్లు చేరవలసిన తేది | 4-6-1987 | 6-6-1987 |
| 2) నామినేషన్ల పరిశీలన | 5-6-1987 | 7-6-1987 |
| 3) నామినేషన్ల ఉపసంహరణ | 6-6-1987 | 8-6-1987 |
| 4) నామినేషన్ల జాబితా ప్రచురణ | 6-6-1987 | 8-6-1987 |
| 5) ఎన్నిక జరుగు తేది | 28-6-1987 | 30-6-1987 |

(సం) కమిషనర్ & రిజిస్ట్రార్

తెలుగు సమాచారం Ro.No. 2222/Adl/C2/87



### CORRECTION

In the A.P. Administrative Tribunal Notice (R. P. No. 2054/1986) published in this Daily Newspaper on 21-5-1987 in Hyderabad edition and on22-5-87 in Vijayawada edition the word CHITTOOR mentioned in the last line of 2nd para should be read as Brahmamgari Mattam, Cuddapah Dist.



## కేరళ రాష్ట్ర లాటరీలు

అలెప్పీజిల్లా ప్రభుత్వ యు.పి.స్కూల్, ఆరూరువద్ద 27-5-87న జరిగిన 270వ డ్రా ఫలితాలు

1వ బహుమతి: రూ. 9,00,000/- (తొమ్మిది లక్షల రూపాయలు) టిక్కెట్ నం. B-360776

కన్సోలేషన్ బహుమతి రూ. 5000/- (అయిదువేల రూపాయలు) టిక్కెట్ నంబరు A-360776

2వ బహుమతి రూ. 25,000/- (ఇరవై అయిదువేల రూపాయలు) టిక్కెట్ నంబర్లు A-283738 B-245196 C-199270

3వ బహుమతి రూ. 5000/- (అయిదువేల రూపాయలు) టిక్కెట్ నంబర్లు A-462094 A-252442 B-260852 B-190989 C-327273 C-270018

దిగువ నంబర్లతో అంతమయ్యే టిక్కెట్‌లకు 4వ బహుమతి రూ. 1,000/- (వెయ్యి రూపాయలు) 75588 97574 87395 98008 22108

5వ బహుమతి రూ. 100/- (1497) '776'

6వ బహుమతి రూ. 10/- (15000) '81'

7వ బహుమతి రూ. 5/-(3,00,000) '2' '7'

